PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 122 | విజయవాడ, ఆదివారం 3 డిసెంబర్ 2023 | 6 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 3 December 2023 | Rs

ప్రణాళిక, ఆత్మవిశ్వాసంతో

పోటీ పరీక్షల్లో విజయం

- గ్రూప్-2 స్టడీ మెటీరియల్ పంపిణీలో వక్తలు

లోపలి పేజీలో..

మహిళల ప్రిమియర్ లీగ్ రేసులో 165 మంది

- స్లాట్‌లు 30.. ●9న వేలం

లోపలి పేజీలో..

మిచౌంగ్ ముప్పు

5న నెల్లూరు - మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం

- 70 నుండి 90 కిలోమీటర్ల వేగంతో గాలులు
- పలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు
- నేటి నుండి 144 రైళ్లు రద్దు
- అప్రమత్తంగా ఉండండి : సిఎం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి మిచౌంగ్ తుపాను ముప్పు ముంచుకొస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడనుంది. ఆదివారానికి తుపాన్‌గా మారుతుందని 5వ తేదీన నెల్లూరు-కృష్ణా జిల్లా మచిలీపట్నానికి మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాయుగుండం ప్రభావంతో శనివారం నుంచే నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తీర ప్రాంతంలో సముద్ర అలల ఉధృతి పెరిగింది. శనివారం సాయంత్రానికి చెన్నైకి 420 కిలోమీటర్లు, నెల్లూరుకు 540, బాపట్ల, మచిలీపట్నానికి 650 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమైంది. ఇది మరింత ఉధృతమై వాయువ్యదిశగా 17 కిలోమీటర్ల వేగంతో రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. తీరం దాటే సమయంలో 70 కిలోమీటర్ల నుండి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, భారీ నుండి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ముందు జాగ్రత్త చర్యగా ఆదివారం నుండి ఆరవ తేది వరకు 144 రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. తుపాన్ ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు పడనున్నాయి. ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల పల్నాడు జిల్లాల్లో చాలాచోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురవనున్నాయి. సోమవారం రాయలసీమ ప్రాంతంలో ఒకమోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు తెలిపారు. తక్షణ సహాయ చర్యల కోసం జిల్లాలకు 9 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. సముద్రంలో ఉన్న మత్స్యకారులను వెంటనే ఒడ్డుకు చేరుకునే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.ఎస్ జవహర్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ప్రభావిత జిల్లాల కలెక్టరేట్లలో కంట్రోలు రూములు ఏర్పాటు చేశారు.

నెల్లూరులో శనివారం కురిసిన వర్షానికి చెరువులను తలపిస్తున్న రహదారులు - వార్త లోపలిపేజీల్లో

ముఖ్యమంత్రి సమీక్ష

అధికారులు అప్రమత్తంగా ఉండి, అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తుపాను పరిస్థితిపై క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. విద్యుత్, రవాణా వ్యవస్థలకు అంతరాయం ఏర్పడితే వాటిని వెంటనే పునరుద్ధరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే బాధిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శిబిరాల్లో రక్షిత తాగునీరు, ఆహారం, పాలు, ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు

ప్రజా సమస్యలపై సవివరమైన చర్చ

- అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు డిమాండ్
- నిర్మాణాత్మక చర్చకు ప్రభుత్వం సిద్ధం: మంత్రి ప్రహ్లాద్ జోషి
- రేపటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు
- పార్లమెంట్ ముందుకు 21 బిల్లులు.. అందులో రెండు ఆర్థిక బిల్లులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో సవివరమైన చర్చ జరగాలని అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత, రేపటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభంకానున్నాయి. డిసెంబర్ 4 నుంచి 22 వరకు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. మొత్తం 19 రోజుల పాటు సాగనున్న ఈ సెషన్ లో 15 రోజులు ఉభయ సభలు భేటీ కానున్నాయి. ఈ సెషన్ లో మొత్తం 21 బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టనుంది. అందులో రెండు ఫైనాన్షియల్ బిజినెస్‌కు సంబంధించిన బిల్లులను తీసుకురానుంది. ఈ నేపథ్యంలో శనివారం పార్లమెంట్ లైబ్రరీ భవన్‌లో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష భేటీ జరిగింది. ఈ సమావేశానికి 23 పార్టీల నుంచి 30 మంది నేతలు హాజరయ్యారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణపై అఖిలపక్ష నేతలతో కేంద్రం చర్చించింది. శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టే బిల్లుల వివరాలు అఖిలపక్ష నేతలకు కేంద్రం అందించింది. నిరుద్యోగం, ధరల పెరుగుదల, బిజెపియేతర రాష్ట్రాల పట్ల ఆర్థిక వివక్షపై సవివరంగా చర్చించాలని ప్రతిపక్షాలు కోరాయి.. ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌కి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లులకు హిందీలో పేర్లు పెట్టడంపై అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఐపిసికి బదులుగా భారతీయ న్యాయ సంహిత, సిఆర్‌పిసికి బదులుగా భారతీయ సివిల్ ప్రొటెక్షన్ కోడ్, ఎవిడెన్స్ యాక్ట్‌కు బదులుగా భారతీయ సాక్ష్యా అధినియం అని పేరు పెట్టారు. ఈ చర్యను దక్షిణ భారతదేశంలోని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. సాధారణంగా బిజెపి అనుకూల వైఖరిని అవలంబించే అన్నాడిఎంకె కూడా నిరసనలో భాగస్వామ్యం అయింది. కేంద్ర ప్రభుత్వం తరపున రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ఈ సమావేశంలో పాల్గొనగా, కాంగ్రెస్ తరపున జైరాం రమేష్, ప్రమోద్ తివారీ, గౌరవ్ గొగోయ్, టిఎంసి నుంచి సుదీప్ బంద్యోపాధ్యాయ, డెరెక్ ఓ'బ్రియన్, డిఎంకె ఎంపి విల్సన్, జెఎంఎం మిగతా 5లో

నేడు కౌంటింగ్

- నాలుగు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి
- తెలంగాణ తొలి ఫలితాలు 10 గంటలకు వచ్చే అవకాశం

న్యూఢిల్లీ : నాలుగు రాష్ట్రాల్లో ఓట్లలెక్కింపునకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. మధ్యప్రదేశ్‌లో 230, రాజస్థాన్‌లో 199, తెలంగాణాలో 119, ఛత్తీస్‌గఢ్‌లో 90 స్థానాలకు ఓట్ల లెక్కింపు ఆదివారం ప్రారంభమవుతుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం 49 కౌంటింగ్ సెంటర్లను సిద్ధం చేసింది. ఆయా సెంటర్లలో 1,766 లెక్కింపు టేబుళ్ల, 131 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుళ్ల ఏర్పాటు చేశారు. అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. తొలుత పోస్టల్ బ్యాలెట్లు, హోం ఓటింగ్ బ్యాలెట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత ఉదయం 8.30 గంటల నుంచి ఇవిఎంల లెక్కింపు మొదలవుతుంది. తొలి ఫలితాలు ఉదయం ఆదివారం 10 గంటలకు వచ్చే అవకాశం ఉంది. ముందుగా భద్రాచలం, అశ్వారావుపేట, ములుగు నియోజకవర్గాల ఫలితాలు రానున్నాయి.

కంచే చేనుమేస్తోంది!

- సీనరేజ్‌ను మింగేస్తోన్న ప్రయివేటు సంస్థ
- పైగా అక్రమ తవ్వకాలు?

లోపలి పేజీలో..

ఉపాధ్యాయులకు సాంకేతిక శిక్షణ

కంప్యూటర్ కోర్సు చదివే విద్యార్థులతో తరగతులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కంప్యూటర్ కోర్సు చదువుతున్న విద్యార్థులతో ఈ శిక్షణ తరగతులను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నత విద్యాశాఖ సిద్ధం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటరేక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్(ఐఎఫ్‌పి)ను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. వీటితో పాటు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు బైజూస్ ట్యాబ్‌లను అందించింది. సుమారు 6వేల ఉన్నత పాఠశాలల్లో ఐఎఫ్‌సి ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసేందుకు పాఠశాల విద్యాశాఖ కొనుగోలు చేసింది. ఈ నెల మూడోవారం నాటికి పాఠశాలల్లో బిగించే విధంగా ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ సాంకేతిక పరికరాలను ఎలా ఉపయోగించాలో ఉపాధ్యాయులకు అవగాహన లేదు. కాబట్టి వీటిపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో ఎంటెక్ పూర్తిచేసిన విద్యార్థులను తక్కువ వేతనంతో ఈ శిక్షణ కోసం ఉపయోగించుకోవాలని ఆలోచన చేసింది. అయితే వారు ఆసక్తి చూపకపోవడంతో ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులతో ఇంటర్న్‌షిప్ పేరుతో శిక్షణ ఇప్పించాలని భావిస్తోంది. రాష్ట్రంలో చివరి సంవత్సరం కంప్యూటర్ కోర్సులు చేస్తున్న విద్యార్థులు 65 వేల మంది ఉన్నారు. ఈ కోర్సులు చేస్తున్న బిటెక్ 8వ సెమిస్టర్, డిగ్రీ 6వ సెమిస్టర్ విద్యార్థులతో ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. స్టయిఫండ్ కింద విద్యార్థులకు రూ.12వేలు ఇవ్వనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2వేల మంది విద్యార్థులను ఈ పద్ధతిలో నియమించాలని నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు ఆసక్తిని చూపి దరఖాస్తులు 2వేలు దాటితే రాత పరీక్ష ఆధారంగా ఎంపిక చేస్తామని ఉన్నత విద్యామండలి అధికారులు చెబుతున్నారు. ఎంపికైన ఒక్కో విద్యార్థికి మూడు పాఠశాలలు చొప్పున 2వేల మందికి 6వేల పాఠశాలలు అప్పగిస్తారు.

యుటిఎఫ్ సీనియర్ నాయకులు

దత్తు కన్నుమూత

- నేడు ఆల్వాల్‌లో అంత్యక్రియలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎంఎకె దత్తు (77) హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో శనివారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కొద్ది రోజుల క్రితం ఆస్పత్రిలో చేరారు. ఆరోగ్యం విషమించి శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య లలిత, ఇద్దరు కుమారులు ప్రపూర్ణ, ప్రఫుల్ల ఉన్నారు. ఆయన భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు దోమల్‌గూడలోని టిఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఉంచుతారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆల్వాల్‌లో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ మిగతా 5లో

కృష్ణాజలాల వివాదంపై 6న కీలక సమావేశం

- జలశక్తి శాఖ నిర్ణయం
- ఇప్పటికే కేంద్ర బలగాల ఆధీనంలోకి సాగర్

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

కృష్ణాజలాల వివాదంపై చర్చించేందుకు ఆరవ తేది (బుధవారం) ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కేంద్ర జలవనరుల శాఖ నిర్ణయించింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు హాజరుకావాలని ఆదేశించింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇప్పటికే కేంద్ర బలగాల ఆధీనంలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో శుక్రవారం రాత్రికే ప్రాజెక్టు వద్దకు చేరుకున్న సిఆర్‌పిఎఫ్ దళాలు, శనివారం డ్యామ్ మొత్తాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. ఆరవ తేది నిర్వహించనున్న సమావేశంలో కృష్ణా జలాల వివాదం, సాగర్, శ్రీశైలం డ్యామ్‌ల నిర్వహణ కృష్ణా నదీజలాల యాజమాన్య బోర్డుకు అప్పగించడం తదితరఅ ంశాలపై చర్చించనున్నారు. శనివారం నాడు కూడా ఇవే అంశాలపై రెండు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. దాదాపు గంటపాటు జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మినహా ఇరు రాష్ట్రాటలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎన్నికలు జరగడం, కౌంటింగ్ ఏర్పాట్లలో అధికారయంత్రాంగం నిమగ్నం కావడం తదితర కారణాల రీత్యా ఐదవ తేది సమావేశాన్ని నిర్వహించాలని ఆయన కోరారు. దీంతో ఆరవతేది సమావేశాన్ని నిర్వహిస్తామని జలవనరుల శాఖ కార్యదర్శి ముఖర్జీ అన్నారు. అప్పటి వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయవనం పాటించాలని సూచించారు. నీటి విడుదలకు సంబంధించి ఎపి ఇచ్చిన ఇండెంటుపై సోమవారం కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని కెఆర్‌ఎంబి ఛైర్మన్ శివనందన్ కు ఆయన సూచించారు విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద నెలకొన్న పరిస్థితులను వివరించారు. విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణా వ్యవహరిస్తోందని అన్నారు. తాగునీటి అవసరాలకు నీరు విడుదలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోని కారణంగానే ప్రస్తుత పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు.

ఓటాన్ అకౌంట్ కసరత్తు ప్రారంభం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎన్నికల ఏడాది కావడంతో రానున్న ఆర్థిక సంవత్సరంలో మొదటి మూడు నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమౌతోంది. ప్రభుత్వం నుండి వచ్చిన సంకేతాలతో ఆర్థికశాఖ కసరత్తు ప్రారంభించింది. ఉన్నతస్థాయిలో ఈ దిశలో ఇప్పటికే చర్యలు ప్రారంభమైనాయి. దీనిలో భాగంగా ఆర్థికశాఖకు చెందిన కీలక విభాగాల అధికారులతో ఈ వారంలోనే సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటి ముగిసిన తరువాత శాఖల వారీగా సమావేశాలు నిర్వహించనున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మొదటి మూడునెలలకే ఆమోదం పొందనున్నారు. ఎన్నికల తరువాత ఏర్పడే కొత్త ప్రభుత్వం తుది బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించుకోవాల్సిఉంటుంది. ప్రతియేటా డిసెంబర్‌లోనే బడ్జెట్ కసరత్తు ప్రారంభించి ఫిబ్రవరి చివరిలోగానీ, మార్చి తొలి వారంలోగానీ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెడతారు.

కాప్ సదస్సులో గాజా ప్రకంపనలు

- పాలస్తీనీయులను ఊచకోత కోస్తుంటే మీకు పట్టదా?
- నిలదీసిన పలు దేశాల నేతలు
- మాట్లాడకుండానే వెళ్లిపోయిన ఇజ్రాయిల్ అధ్యక్షుడు
- 15,200కు చేరిన గాజా మృతులు

ఇజ్రాయిల్ దాడిలో గాయపడిన చిన్నారుల హాహాకారాలు

గాజా : గాజాపై ఇజ్రాయిల్ తిరిగి ప్రారంభించిన హంతక దాడులు కాప్-28 సదస్సులోను ప్రకంపనలు సృష్టించాయి. పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ అత్యంత దుర్మార్గంగా దాడులు చేస్తుంటే, దాని గురించి ఈ సదస్సు చర్చించనక్కర్లేదా? అని పలు దేశాల నేతలు ప్రశ్నించారు. ఇజ్రాయిల్ దాడుల్లో మృతుల సంఖ్య 15,200కి పెరిగింది. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ ప్రాంతం సహా 400కి పైగా లక్ష్యాలపై గత రాత్రంతా దాడులు జరిపినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ తెలిపింది. మరణించిన వారిలో 70 శాతం మంది మహిళలు, పిల్లలేనని ఆ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అష్రఫ్ అల్ - ఖిద్రా తెలిపారు. 40 వేల మందికిపైగా ప్రజలు తీవ్ర గాయాల పాలయ్యారని చెప్పారు. ఇంకా వేలమంది పౌరుల ఆచూకీ లభించాల్సి ఉందని, మృతుల సంఖ్య వేలల్లో పెరగవచ్చునని పేర్కొంది.

ఇజ్రాయిల్ దారుణాలను ఖండించిన నేతలు

ఇజ్రాయిల్ దాడుల ప్రభావం దుబాయ్‌లో జరుగుతున్న కాప్ 28 సదస్సుపై పడింది. పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఘోరాలను ఖండిస్తూ పలువురు నేతలు ప్రకటనలు చేశారు. వాతావరణ ముప్పు యుద్ధం యొక్క వినాశనాన్ని మరింత పెంచుతాయని జోర్డాన్ రాజు హెచ్చరించారు. యుద్ధం వల్ల తీవ్రంగా ప్రభావితమైన పాలస్తీనియన్లను కూడా ఇందులో చేర్చాలని అన్నారు. పాలస్తీనా అథారిటీ ప్రతినిధి సభ్యుడు హదీల్ ఇకమిస్ మాట్లాడుతూ, ఇక్కడ జరుగుతున్న ప్రపంచ సదస్సు, యుద్ధాన్ని విస్మరిస్తే ఇక అర్థం లేదని అన్నారు. ఇంత నరమేధం జరుగుతున్న సమయంలో మనం ఇక్కడ దేనికోసం చర్చిస్తున్నామని ఆయన ప్రశ్నించారు. ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఇజాక్ హెర్జోగ్ సదస్సులో ప్రసంగించాల్సి వుంది. కానీ, మాట్లాడకుండానే లేచి వెళ్లిపోయారు. బహుశా తీవ్రమైన ప్రతిస్పందనలు తలెత్తవచ్చనే భయంతోనే ఆయన మాట్లాడకపోయి ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో మాట్లాడుతూ, పాలస్తీనియన్లపై సాగుతున్న ఊచకోతను, దారుణ చర్యలను తీవ్రంగా ఖండించారు.

గాజాలో మళ్లీ బాంబుల మోత వినిపిస్తోందంటూ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తన ప్రసంగంలో ప్రస్తావించారు, నేరుగా ఇజ్రాయిల్‌ను విమర్శించలేదు. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడానికి బదులుగా వాటిని దశలవారీగా తొలగించాలని కోరారు. భూగోళం ఇప్పటికే చాలా కీలకమైన సంకేతాలను పంపిస్తోందని ఆయన నేతలను హెచ్చరించారు.

వెనక్కి రండి

ఖతార్ మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణ కోసం దోహాలో జరుగుతున్న చర్చల్లో ప్రతిష్టంభన నెలకొనడంతో చర్చలు జరుపుతున్న ప్రతినిధి బృందాన్ని వెంటనే వెనక్కి వచ్చేయాల్సిందిగా ఇజ్రాయిల్ ఆదేశించింది. మరింతమంది బందీలను విడిపించేందుకు గానూ కాల్పుల విరమణను పొడిగించేలా ఒప్పందం కుదుర్చుకునే లక్ష్యంతో చర్చలు జరుగుతున్నాయి. బందీల్లో ఎంతమంది జీవించి వున్నారో తెలియదంటూ హమాస్ నేత ఒకరు వ్యాఖ్యానించిన నేపథ్యంలో చర్చలు నిలిపివేయాలని ఇజ్రాయిల్ నిర్ణయించింది. విడుదల చేయాల్సిన మరో 10మంది బందీల జాబితా ఇజ్రాయిల్ వద్ద వుంది. అందులోని వారందరినీ వెంటనే విడుదల చేసేలా మరొకరోజు కాల్పుల విరమణను పొడిగించాలని తొలుత ఇజ్రాయిల్ భావించింది.

భయం నీడన బతుకులు

గాజాలో పరిస్థితులు మరింత భయంకరంగా తయారయ్యాయని, ఉధృతంగా యుద్ధం సాగుతోందని రెడ్‌క్రాస్ డైరెక్టర్ జనరల్ తెలిపారు. కాప్ సదస్సులో ఆయన మాట్లాడుతూ, కొత్త తరహా విధ్వంసం చోటు చేసుకుంటోందన్నారు. కీలకమైన మౌలిక వసతులతోపాటూ ప్రజల నివాసాలు, భవంతులపై కూడా దాడులు విచక్షణారహితంగా జరుగుతున్నాయన్నారు. ఇంత తీవ్రస్థాయిలో హింస జరుగుతుండడంతో గాజాలోకి మానవతా సాయం వెళ్లడం కష్టంగా మారిందన్నారు. గాజాలో ప్రజలు అనుక్షణం భయం నీడన బతుకు వెళ్లదీస్తున్నారని అన్నారు.

ఎల్ఐసిని దెబ్బతీయాలని చూస్తే ఊరుకోం

- ఐసిఇయు విశాఖ డివిజన్ 49వ జనరల్ కాన్ఫరెన్స్‌లో వక్తలు
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం

లోపలి పేజీలో..

త్వరలో భవిష్యత్ కార్యాచరణ : చంద్రబాబు

- దుర్గమ్మను దర్శించుకున్న మాజీ సిఎం దంపతులు

కేంద్రం తీరు అప్రజాస్వామికం

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సాగర్ డ్యామ్‌ను కేంద్రం సిఆర్‌పిఎఫ్ ఆధీనంలోకి తీసుకోవడం అప్రజాస్వామికమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించి తెలంగాణాతో సంప్రదించి సమస్యను పరిష్కరించే వైఖరి కాకుండా చివరలో పోలీసు బలగాలను మోహరించి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తేలా చేయడం సమంసజసం కాదని పేర్కొన్నారు. బాధ్యతగల ప్రభుత్వాలు సామరస్యపూర్వక పద్ధతిని పాటించకుండా పోలీసు బలగాల ద్వారా పరిష్కరించాలనుకోవడం పొరపాటని సూచించారు. కేంద్రం సిఆర్‌పిఎఫ్ బలగాలతో సాగర్ డ్యామ్‌ను స్వాధీనం చేసుకోవడం భవిష్యత్‌లో నీటి నిర్వహణ కూడా తామే చూస్తామని అక్కడ తిష్ట వేయడం అప్రజాస్వామికమని తెలిపారు.

గ్రామీణ స్థాయిలో క్రీడామైదానాలు

- మంత్రి రోజాకు డివైఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఆడుదాం ఆంధ్ర’ టోర్నీ విజయవంతం కావాలంటే గ్రామీణ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు క్రీడా మైదానాలను ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ కోరింది. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి ఆర్‌కె రోజా, శాప్ ఎండి ధ్యానచందర్‌లను ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు వై రాము, జి రామన్న విజయవాడలో కలిసి వినతిపత్రం అందించారు. పిఇటి, కోచ్‌లను నియమించి క్రీడాకారులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అనేక చోట్ల క్రీడ మైదానాలు కబ్జాకు గురి అవుతున్నాయని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ‘ఆడుదాం ఆంధ్ర’ విజేతలకు రిజిస్టర్డ్ క్రీడ సంఘాలతో సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. గతంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో గెలుపొందిన వారికి పెండింగ్‌లో ఉన్న నగదు ప్రోత్సాహకాలు వెంటనే చెల్లించాలని కోరారు. ‘పే అండ్ ప్లే’ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శాప్ పరిధిలో కోచ్‌ల నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి కృష్ణ, ఎన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

కులాల గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు

- పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సమాజంలో అణగారిన, వెనుకబడిన తరగతులకు నిర్ణయాత్మక అధికారం కావాలని, వారి వారి కులాలకు సంబంధించి అభివృద్ధి వైపు నడిపించే నిజమైన అధికారం వారికి చెందాలన్నదే తమ పార్టీ ఆకాంక్ష అని జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన సమక్షంలో పలువురు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ వైసిపి నాయకులకు కులాల గురించి మాట్లాడే అర్హత లేదని, 80 శాతం పదవులు ఒకే సామాజిక తరగతికి కట్టబెట్టారన్నారు. వైసిపి నేతలకు దోచుకున్నది సరిపోకే కల్తీ మద్యం రూపంలో ప్రజల ప్రాణాలు తీసి సంపాదిస్తున్నారని పవన్‌కల్యాణ్ ఆరోపించారు. కాగా రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావుతో పాటు తూర్పుగోదావరి, శ్రీకాకుళం, ఉమ్మడి కడప జిల్లాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

కంచే చేనుమేస్తోంది!

- సీనరేజ్‌ను మింగేస్తోన్న ప్రయివేటు సంస్థ
- పైగా అక్రమ తవ్వకాలు?

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

కంచే చేను మేస్తున్న చందంగా ఒక ప్రయివేట్ సంస్థ వ్యవహరిస్తోంది. కాంట్రాక్టర్ల నుంచి వసూలు చేస్తున్న సీనరేజిని ప్రభుత్వానికి సక్రమంగా కట్టడం లేదు. పైగా, అక్రమంగా మట్టి తవ్వకాలు చేసి అమ్ముకుంటోంది. ఇదంతా బహిరంగంగా జరుగుతున్న గనుల శాఖ చోద్యం చూస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీనరేజ్ వసూలు చేసే బాధ్యతను ఉమ్మడి అనంతపురం జిల్లాలో అమిగోస్ సంస్థకు ఈ ఏడాది మార్చి మూడు నుంచి అప్పగించింది. మట్టిని తవ్వుతున్న కాంట్రాక్టర్ల నుంచి సీనరేజ్ వసూలు చేసి నెలకు 10.50 కోట్ల చొప్పున గనుల శాఖకు చెల్లించాలి. కానీ, ఒప్పందం ప్రకారం ఆ సంస్థ ఏ నెల కూడా ఆ మేరకు చెల్లించిన దాఖలాలు లేవు. మట్టి తవ్వకాలకు ప్రభుత్వ పనులకు మాత్రమే తాత్కాలిక పర్మిట్లు ఇస్తారు. కాంట్రాక్టరు చేస్తున్న పనికి సంబంధించిన వివరాలను తీసుకుని పర్మిట్లు మంజూరు చేయాలి. అయితే, కాంట్రాక్టర్లకు బదులు అమిగోస్ సంస్థకు చెందిన కొంతమంది వారికే ఆ సంస్థ తాత్కాలిక పర్మిట్లు జారీ చేసినట్లు, తద్వారా లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని అక్రమంగా తరలించి అమ్ముకున్నట్లు ఆరోపణలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. బుక్కరాయసముద్రంలో సర్వే నంబర్ 113, ఆత్మకూరు మండల కేంద్రంలో సర్వే నెంబరు 290, పెద్దపప్పూరు మండలం జూటూరులోని సర్వే నంబరు 1,281, పామిడి మండలం వంకరాజు కాలువ గ్రామం పరిధిలో సర్వే నెంబరు పేర్కొనకుండానే తాత్కాలిక పర్మిట్లు ఇచ్చింది. ఆత్మకూరులో రాజశేఖర్, వంకరాజు కాలువలో ప్రవీణ్‌కుమార్ పేరున ఇవి మంజూరయ్యాయి. అయితే, ఈ ఇద్దరికీ ఎక్కడా ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టులు లేవని సమాచారం. అయినా, హంపాపురం, నరసినేకుంట, బుక్కరాయసముద్రం, నరసాపురం, యల్లనూరు మండలాల్లో పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు వారు జరిపారు. వారిద్దరూ ఆ సంస్థకు సంబంధించిన వారేనని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

బుక్కరాయసముద్రంలో మట్టి అక్రమ తవ్వకాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు (ఫైల్ ఫోటో)

అనుమతులున్నా తవ్వకానికి వీల్లేదు!

తమకు తవ్వకాలకు అనుమతులు ఉన్నా తవ్వడానికి వీల్లేదంటూ అమిగోస్ సంస్థ ప్రతినిధులు అడ్డుపడుతున్నారని కొంతమంది లీజుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గనుల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని చెప్తున్నారు. లీజుదారుడిని అయినందున తవ్వకాలు జరపకున్నా సీనరేజీ చెల్లించాలంటూ అమీగోస్ సంస్థ ప్రతినిధులు ఒత్తిడి తెస్తున్నారంటూ గుంతకల్లులో 5వ వార్డు కౌన్సిలరు కుమారుడు దర్గా రమేష్ ఇటీవల ఆత్మహత్యానికి పాల్పడ్డారు. వీటిపై గనుల శాఖ ఇంఛార్జి డిప్యూటీ డైరెక్టర్‌ను వివరణ కోరేందుకు ‘ప్రజాశక్తి’ ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

‘అమిగోస్’పై చర్యలు తీసుకోవాలి

అమిగోస్ సంస్థకు సీనరేజ్ ఛార్జీలు వసూలు చేసే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. దీన్ని సాకుగా తీసుకొని అక్రమంగా ఆ సంస్థకు సంబంధించిన ప్రతినిధులే తవ్వకాలను జిల్లాలో జరుపుతున్నారు. మట్టి అక్రమ తవ్వకాలపై ఉన్నతాధికారులకు సిపిఎం ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. సీనరేజ్ ఛార్జీలను వసూలు చేసే బాధ్యతను ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు అప్పగించడం సరైంది కాదు. అమిగోస్ సంస్థపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

-వి.రాంభూపాల్,
సిపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శి

గ్రూప్-2 స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న వక్తలు

ప్రణాళిక, ఆత్మవిశ్వాసంతో పోటీ పరీక్షల్లో విజయం

- గ్రూప్-2 స్టడీ మెటీరియల్ పంపిణీలో వక్తలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ)

కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సులభమని, తద్వారా ప్రజలకు సేవ చేసే చక్కటి అవకాశం లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు రచించిన గ్రూప్ -2 స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, కెవిపిఎస్ ఆధ్వర్యాన శనివారం జరిగింది. స్టడీ మెటీరియల్‌ను సివిల్ సప్లయ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.వీరపాండియన్, విజయవాడ సౌత్‌జోన్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్, పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్టు కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పోటీ పరీక్షలు రాసే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. పోటీ ఏ స్థాయిలో ఉన్నా ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాస్తే మంచి మార్కులు పొంది ఉద్యోగం సాధించవచ్చని తెలిపారు. సివిల్ సప్లమ్ ఎండి వీరపాండ్యన్ మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు స్థిరమైన లక్ష్యాలు ఉండాలన్నారు. రకరకాల పుస్తకాలు చదవడం కంటే ఒకే పుస్తకాన్ని ఎక్కువసార్లు చదవడం వల్ల ఎక్కువ ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఎసిపి రవి కిరణ్ మాట్లాడుతూ.. గ్రూప్ -1లో 12వ ర్యాంకు సాధించేందుకు తాను చదివిన పుస్తకాలను విద్యార్థులు ఎలా చదవాలో కూలంకుషంగా వివరించారు. పూలే అంబేద్కర్ విజ్ఞానకేంద్రం ఛారిటబుల్ ట్రస్టు కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని పెద్దఎత్తున చేపట్టాలని కోరారు. తద్వారా నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జిఆర్‌కె పోలవరపు కళాసమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి, పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ అంధ్ర మాల్యాద్రి, సిద్ధార్థ ఐఎఎస్ అకాడమీ ఛైర్మన్ మన్నం రాజారావు, మ్యాథ్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.లెనిన్‌బాబు, కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.నటరాజు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల పై ఇసి దృష్టి

- సాఫ్ట్‌వేర్ బాధ్యతలు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు అప్పగింత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్థానిక సంస్థలు, అర్బన్ లోకల్ బాడీల్లో ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టి సారించంది. ఎన్నికలు ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు సాఫ్ట్‌వేర్ మాడ్యూల్‌ను నూతనంగా తయారు చేయించాలని ఇప్పటికే నిర్ణయించింది. హైదరాబాద్‌కు చెందిన సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు కమిషన్ అప్ప.జెప్పినట్లు తెలిసింది. నూతన సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన మాడ్యూల్స్‌కు సంబంధించిన వివరాలు గతంలో లాగా కాకుండా కొత్తగా రెవిన్యూ యూనిట్స్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా, గ్రామ పంచాయతీల హ్యాబిటేషన్స్ వారీగా నమోదు చేసి పంపాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ , 26 జిల్లాల కలెక్టర్లకు లేఖలు కూడా రాసింది. మాస్టర్ డేటాకు సంబంధించి వివరాలన్నింటినీ మాస్టర్ డేటా ఎక్సెల్ ఫార్మట్‌లో వీలైనంత త్వరగా పంపించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. రెవిన్యూ యూనిట్స్ ఫార్మట్‌లో మొత్తం 9 కాలమ్స్ ఉన్నాయి. జిల్లా పేరు, రెవిన్యూ డివిజన్, మండలం, రెవిన్యూ గ్రామం, హ్యాబిటేషన్ పేరు, ఏరియా (చదరపు అడుగుల్లో), జనాభా, ప్రాంతం(కాలనీపేరు, అపార్టుమెంట్స్, డోర్ నెంబర్స్) వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. అసెంబ్లీ నియోజకవర్గాల ఫార్మట్‌లో జిల్లా పేరు, రెవిన్యూ డివిజన్, అసెంబ్లీ నియోజకవర్గం సీరియల్ నెంబరు, నియోజకవర్గం పేరు, మండలాల పేర్లు, రెవిన్యూ, హ్యాబిటేషన్ లాంటి వివరాలు పూర్తి చేసి పంపాలని ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్లకు రాసిన లేఖలో పేర్కొంది.

సాగర్ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

ప్రజాశక్తి- విజయపురి సౌత్ (పల్నాడు జిల్లా)

నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల కొనసాగుతోంది. గురు, శుక్రవారాల్లో రెండు గేట్ల ద్వారా 3,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన రాష్ట్ర అధికారులు శనివారం ఒక గేటు ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. నాల్గో రోజు కూడా ప్రాజెక్టు నిర్వహణపై వివాదం కొనసాగింది. సిఆర్‌పిఎఫ్ బలగాలు ప్రాజెక్టు వద్దకు చేరుకున్నా కేంద్రం తుది నిర్ణయం తీసుకోకపోవడం, శనివారం జరగాల్సిన సమావేశం ఆరో తేదీకి వాయిదా పడడంతో అప్పటి వరకు బలగాలను కొనసాగించాలని ఎపి, తెలంగాణ ప్రభుత్వాలు యోచిస్తున్నాయి. కేంద్ర బలగాలతో రాష్ట్ర పోలీసు అధికారులు చర్చలు జరిపారే కానీ, యథాతథ స్థితిని కొనసాగిస్తున్నారు. 13వ గేటు వద్ద రాష్ట్ర పోలీసులు వేసిన ముళ్ల కంచెను ఇంకా తొలగించలేదు.

కేంద్ర అధికారుల సందర్శన

సాగర్ డ్యామ్‌ను శనివారం కెఆర్‌ఎంబి సభ్యులు ఎస్.సి.అశోక్ కుమార్, ఇఇ రఘునాథ్ శనివారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ వైపు ఉన్న నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శించిన అనంతరం ఆంధ్ర వైపు వచ్చారు. ఎపి, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంచాయితీపై నాగార్జున సాగర్ డ్యాం వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై కేంద్ర జలశక్తి శాఖ వీడియో కాన్ఫరెన్స్ ముగిసింది. గంటన్నరపాటు కొనసాగిన ఈ సమావేశం నిర్ణయాలను త్వరలో విడుదల చేస్తామని సిడబ్ల్యుసి ఛైర్మన్ వోహ్రా తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులతోపాటు వాటి అనుబంధ ఉమ్మడి నిర్మాణ ప్రాజెక్టులను కూడా కృష్ణా నది యాజమాన్య బోర్డు (కెఆర్‌ఎంబి) పర్యవేక్షణలో కేంద్ర బలగాల పరిధిలోకి తీసుకోవాలని కేంద్ర జల వనరుల శాఖ నిర్ణయించిన సంగతి తెలిసిందే. నాగార్జునసాగర్ డ్యామ్‌ను సిడబ్ల్యుసి అసిస్టెంట్ డైరెక్టర్ విఎన్.రావు సందర్శించి అధికారులకు కీలక సూచనలు చేశారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టుపై సిఆర్‌పిఎఫ్ బలగాలు, రాష్ట్ర పోలీసులు

కంట్రోల్ రూమ్‌ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ : సిఎస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తుఫాన్ ముందస్తు జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ కె.ఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ కోత కోసి పసలపై ఉన్న పంటలను కాపాడుకునేందుకు అవసరమైన సలహాలను రైతులకు ఇవ్వాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. సిసిఎల్ఎ జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ తీర ప్రాంత జిల్లాల కలెక్టర్లు పూర్తి సన్నద్ధంగా ఉండాలన్నారు. నిత్యావసర సరుకులను జిల్లాల్లో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్థిక, వ్యవసాయశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్ఎస్ రావత్, గోపాలకృష్ణ ద్వివేది, పౌరసరఫరాలశాఖ కమిషనరు హెచ్ అరుణ్‌కుమార్, విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అమరావతి భారత వాతావరణ శాఖ డైరెక్టర్ స్టెల్లా, ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

ఇంధనశాఖ అప్రమత్తం

రాష్ట్రానికి తుఫాన్ ప్రభావం ఉన్న నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. తుఫాన్ ప్రభావం ఉన్న జిల్లాల్లో అవసరమైన సామాగ్రిని రవాణ చేసేందుకు సిద్ధం చేయాలని చెప్పారు. ఈ మేరకు మూడు డిస్కంల సిఎండిలతో శనివారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వమించారు.

తుపాను ప్రభావం కోస్తా జిల్లాలపై చూపే అవకాశం ఉందని, దీనిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఎక్కడైనా నష్టం జరిగితే వెంటనే దానిని పునరుద్ధరించేందుకు అవసరమైన సిబ్బంది, జనరేటర్లు, జెసిబి వంటి వాటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రభావం ఉన్న జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి జిల్లాకొక నోడల్ అధికారులను నియమించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిఈపిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్, ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండిలు ఐ పృథ్వీతేజ్, జె పద్మ జనార్ధన్ రెడ్డి, కె సంతోషరావు పాల్గొన్నారు.

నెల్లూరులో రెడ్ అలర్ట్

- కలెక్టరేట్, డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూం
- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు : కలెక్టర్
- మిచాంగ్ తుపాన్ నేపథ్యంలో అప్రమత్తత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మిచాంగ్ తుపాన్ నేపథ్యంలో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా శనివారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. నగరంలోని లోతట్టు రహదారులు జలమయమయ్యాయి. శివారు ప్రాంతాలైన తల్పగిరి కాలనీ, ఆర్‌టిసి కాలనీలు జలమయమయ్యాయి. మైపాడు తీరంలో సముద్ర కెరటాల ఉధృతి పెరిగింది. తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో నెల్లూరు జిల్లాను అధికారులు రెడ్‌అలర్ట్‌గా ప్రకటించారు. తుపాన్ తీరం దాటుతుందన్న నేపథ్యంలో సోమవారం విద్యా సంస్థలకు కలెక్టర్ హరినారాయణన్ సెలవులు ప్రకటించారు. రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల మూడు నుంచి ఐదు వరకు జిల్లాపై తుపాన్ ప్రభావం ఉంటుందన్నారు. తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా నివారించేందుకు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని చెప్పారు. ముందస్తు చర్యల్లో భాగంగా రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, పౌర సరఫరాలు, తదితర డిపార్ట్‌మెంట్స్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. కలెక్టరేట్, డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.

నేటి నుంచి ఐదు వరకూ చేపల వేటకు వెళ్లకుండా సముద్ర తీర ప్రాంత మత్స్యకారులను,పెన్నా నది పరీవాహక ప్రాంతంలో ఉండే మత్స్యకారులను అప్రమత్తం చేశామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రభుత్వ సిబ్బందికి ఎటువంటి సెలవులూ ఇవ్వరాదని,హెడ్ క్వార్టర్ దాటి వెళ్లరాదని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో నిత్యావసర సరుకులు సిద్ధం చేసుకునేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అన్నీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో జనరేటర్లను, డీజిల్‌ను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాబోవు మూడు రోజులలో అవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లరాదని విజ్ఞప్తి చేశారు.

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్ర ప్రగతిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పోరాటాలతో కాపాడుకుంటామని విశాఖ జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నూకరాజు, యు.రాజు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలే దీక్షలు శనివారానికి 975వ రోజుకు చేరాయి. దీక్షల్లో మున్సిపల్ కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ వల్ల రిజర్వేషన్లకు విఘాతం కలుగుతుందన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, వికలాంగులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. విశాఖ నగర అభివృద్ధిలో స్టీల్‌ప్లాంట్‌దే కీలకపాత్ర అని గుర్తుచేశారు. అటువంటి పరిశ్రమను ప్రయివేటీకరించేందుకు యత్నిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శి జె.నాయుడు, యుజిడి కార్మికుల సంఘం అధ్యక్షులు ఇ.ఆదినారాయణ, నాయకులు వెంకటరావు, అప్పలరాజు, ఎస్.సూరప్పుడు పాల్గొన్నారు.

ఎం. బాలకాశి బహిష్కరణ

- యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రకటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎం. బాలకాశిని యూనియన్ నుండి బహిష్కరించినట్లు ఆ సంఘం ప్రకటించింది. విజయవాడలోని ఎంబివికెలో యూనియన్ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం శనివారం జరిగింది. అవినీతికి, యూనియన్ విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడినందుకు యూనియన్ నుండి బహిష్కరిస్తూ ఈ సమావేశం తీర్మానం చేసినట్లు సంఘ అధ్యక్షులు జి. రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎ.వి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా ముజఫర్ అహ్మద్, కె. ఉమామహేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యల మీద ఈ నెల 18 వ తేదిన ఎస్.సి కార్యాలయాల వద్ద ఆందోళన చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సిఐటియు రాష్ట్ర కమిటీ నుండి కూడా..

సిఐటియు రాష్ట్ర కమిటీ నుండి కూడా బాలకాశిని బహిష్కరిస్తున్నట్టు ఆ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వి నాగేశ్వరరావు, సిహెచ్ నరశింగరావు తెలిపారు. సిఐటియు రాష్ట్ర నాయకులుగా ఉంటూ కంపెనీల దగ్గరనుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి, అవినీతికి పాల్పడటంతో గతంలోనే బలకాశీని ఆఫీసు బేరర్స్ నుండి తొలగించినట్లు పేర్కొన్నారు. అతను చూస్తున్న వివిధ రంగాల్లో కూడా విచ్ఛినకర చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో సిఐటియు రాష్ట్ర కమిటీ నుండి కూడా తొలగించాలని నిర్ణయించినట్లు వారు వివరించారు.

ఎమ్మెల్సీ ఇలాంటి కారులో వస్తారా !!

- లక్ష్మణరావు పట్ల టోల్‌ప్లాజా సిబ్బంది దురుసు ప్రవర్తన
- ‘హంగూ, ఆర్భాటం లేదు... నువ్వు ఎమ్మెల్సీవా’ అంటూ వాగ్వాదం

ప్రజాశక్తి - కంచికచర్ల (ఎన్‌టిఆర్ జిల్లా)

కీసర టోల్‌గేట్ వద్ద ఎంఎల్‌సి లక్ష్మణరావు కారును నిలిపివేసి ఆయనతో వాదులాడుతున్న టోల్‌గేట్ సిబ్బంది

వట్టభద్రులతో ఎన్నుకోబడి.. శాసన మండలిలో రెండు దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావును కీసర టోల్ ప్లాజా సిబ్బంది తీవ్రంగా అవమానించారు. మూడుసార్లు ఎమ్మెల్సీగా ఎన్నికైనా ఎలాంటి హంగూ, ఆర్భాటం లేకుండా నిరాడంబరంగా ఉండే ఆయన పట్ల “నువ్వు ఎమ్మెల్సీవా! ఇలాంటి కారులో వస్తారా..!!” అంటూ టోల్ ప్లాజా సిబ్బంది దురుసుగా ప్రవర్తించారు. ఆయన కారును నిలిపి అవమానించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు శనివారం గుంటూరు నుండి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పర్యటనకు కారులో వెళ్తున్నారు. కంచికచర్ల మండలం కీసర వద్ద టోల్‌ప్లాజా వద్ద ఆయన కారును టోల్ రుసుము నిమిత్తం సిబ్బంది నిలిపివేశారు. తాను ఎమ్మెల్సీనని చెప్పినా సిబ్బంది వినిపించుకోలేదు. పాతబడిన కారును చూసి..“నువ్వు ఎమ్మెల్సీవేనా” అంటూ ముందుకు కదలనివ్వలేదు. దీంతో, లక్ష్మణరావు కారు దిగి టోల్‌ప్లాజా సిబ్బందికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా పట్టించుకోలేదు. “ఎమ్మెల్సీ అంటే ఎలా ఉంటాడో మాకు తెలుసు... రోజూ ఇటువైపుగా ఎంతోమంది ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఎస్కార్ట్‌తో వెళ్తుంటారు... నువ్వు ఎమ్మెల్సీవని ఎలా అనుకోవాలి” అంటూ ఆయనతో వాగ్వాదానికి దిగారు. చివరకు గుర్తింపు కార్డు చూపిన తరువాత ఆయన కారుకు అనుమతించారు. టోల్‌ప్లాజా సిబ్బంది తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన లక్ష్మణరావు... ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

భూములను గద్దల్లా కాజేస్తున్నారు

- వైసిపి నేతలపై అచ్చెన్నాయుడు ఆరోపణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులే రాబందుల్లా ప్రజలను పీక్కుతింటున్నారని అధికార పార్టీ నేతలనుద్దేశించి టిడిపి రాష్ట్రఅధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. ఎమ్మెల్యేలు భూములను గద్దల్లా ఎగరేసుకుపోతున్నారని విమర్శించారు. భూ వివాద పరిష్కారానికి నరసరావుపేటకు చెందిన కుటుంబం స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని కలిశారని తెలిపారు. ఎమ్మెల్యే వారి నుంచి రూ.16 లక్షలు అడగటం దారుణమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వేధింపులు తట్టుకోలేక ఆ కుంటుంబం ఆత్మహత్యకు యత్నించడం తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. గోపిరెడ్డిని పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాగా నాగార్జున సాగర్ సాక్షిగా జగన్ నీటి నాటకం ఆడారాని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ విమర్శించారు. హఠాత్తుగా రైతుల కోసమే దండయాత్ర చేశానని చెప్పడం ప్రజల్ని మోసగించడమేనని విమర్శించారు. సమసిపోయిన ప్రాంతీయ విద్వేషాలను తిరిగి రెచ్చగొట్టి లబ్ధి పొందాలనుకోవడం రాజకీయ దుర్బుద్ధిలో భాగమనేనని ఆరోపించారు.

సిపిఐకి ఇస్తున్న మర్యాద ఏదీ?

- మీరు నాటిన చెట్టును మీరే నరుక్కుంటున్నారు
- పువ్వాడ నాగేశ్వరరావుకు సిపిఐ నేత నారాయణ లేఖ

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ సిపిఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావుకు ఆ పార్టీ జాతీయ కార్యదర్శి కె నారాయణ శనివారం లేఖ రాశారు. సిపిఐలో ఉన్నత పదవులు అనుభవించి ఇప్పుడు సాధారణ సభ్యుడిగా కొనసాగుతున్నా... పార్టీ అన్ని విధాలుగా గౌరవించిందని నారాయణ పేర్కొన్నారు. ‘మీ కుమారుడు రాజకీయాల్లో ఉండవచ్చు. కానీ, మీరు సిపిఐలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకులుగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా బాధ్యతలు నెరవేర్చారు. అయినా, పార్టీకి మీరు ఇస్తున్న మర్యాద, గౌరవం ఏదని పువ్వాడను ప్రశ్నించారు. మీ అబ్బాయి రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత పార్టీలు మారుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ప్రతి సందర్భంలోనూ మీ కుమారుడిని సమర్థించారు తప్ప, సిపిఐ తీసుకున్న విధానాలను బహిరంగంగా సమర్థించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కనీసం ప్రకటన కూడా చేయలేదు. మీవల్ల పార్టీ కేడర్ కూడా ఇబ్బందులు పడుతోంది. మీరు నాటిన చెట్టును మీరే నరుక్కుంటున్నారు’ అని నారాయణ ఈ లేఖలో పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలను, పార్టీ ప్రభావాన్ని కించపర్చవద్దని ఆయన కోరారు. ఖమ్మం జిల్లా సిపిఐ కార్యాలయం ముందున్న ‘మీ ఫ్లెక్సీని మీరే తొలగించాలి’ అని పువ్వాడకు సూచించారు.

అనుమానాస్పదంగా ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-అనంతపురం

అనుమానాస్పదస్థితిలో ఓ ఇంటర్ విద్యార్థిని మృతి చెందారు. అనంతపురంలోని నలంద జూనియర్ కళాశాల హాస్టల్లో ఈ శుక్రవారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. దిశ డిఎస్పి అంథోనప్ప తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం కలుహోళ్ల గ్రామానికి చెందిన పాటిల్ సుధా (18) అనంతపురంలోని నలందా కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇటీవల స్వగ్రామంలో నిర్వహించిన గౌరమ్మ పండుగకు నవంబరు 29న కళాశాల నుంచి విద్యార్థిని ఇంటికి వెళ్లారు. తిరిగి డిసెంబరు ఒకటి మధ్యాహ్నం 2.40 గంటలకు లేడీస్ హాస్టల్కు వచ్చారు. కళాశాలకెళ్లి సాయంత్రం 5.52 గంటలకు తిరిగి హాస్టల్కు చేరుకున్నారు. నాలుగో అంతస్తుపైకి ఎక్కి అక్కడి నుంచి కిందకు దూకేశారు. తీవ్రగాయాలతో సుధా అక్కడికక్కడే మరణించారు. ఈ విషయాన్ని కళాశాల యాజమాన్యం పోలీసులకు తెలిపింది. తమ కూతురి మృతిపై అనుమానాలు ఉన్నాయని విద్యార్థిని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కులగణన దేశ వ్యాప్తంగా చేపట్టండి

- రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బిసి జనగణనను కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు డిమాండ్ చేశారు. జనగణనలో భాగంగా కులగణనను కూడా చేపట్టాలని, దీనిని దేశ వ్యాప్తంగా ఒకేసారి నిర్వహించాలని కోరారు.

గుంటూరులోని తన కార్యాలయంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బిసి గణనకు కేంద్రం ముందుకు రావాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కాకుండా దేశ వ్యాప్తంగా నిర్వహించడం ద్వారా దేశంలోని బిసిలకు మేలు జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బిసిలకు అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో వాయిదా వేసిన కులగణనను వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బిసిలపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం స్పందించాలన్నారు. ఆయా సంఘటనల్లో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిసిల హక్కుల కోసం ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

ఎల్ఐసిని దెబ్బతీయాలని చూస్తే ఊరుకోం

- ఐసిఇయు విశాఖ డివిజన్ 49వ జనరల్ కాన్ఫరెన్స్లో వక్తలు
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం

మాట్లాడుతున్న ఎంవిఎస్.శర్మ, వేదికపై సతీష్ తదితరులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎల్ఐసిని దెబ్బతీయాలని చూసే శక్తుల ఓటమే లక్ష్యంగా ఉద్యోగులు, ప్రజలు పని చేయాలని పలువురు వక్తలు విశాఖ వేదికగా పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసిఇయు) విశాఖ డివిజన్ 49వ జనరల్ కాన్ఫరెన్స్ శనివారం విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగింది. దీనికి యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఎం.కామేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ కాన్ఫరెన్స్లో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తితో, అభ్యుదయ భావాలతో ఎల్ఐసి రక్షణకు పోరాడాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఎల్ఐసిలో 40 కోట్ల మంది పాలసీదారులు రూ.లక్షల కోట్లు దాచుకున్నారని, ఆ డబ్బును కార్పొరేట్లు దోచుకోవాలని చూస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కారు వారికి వత్తాసు పలుకుతోందన్నారు. ఇన్సూరెన్స్ రంగం సొంత కాళ్లపై నిలబడాలంటే బిజినెస్ను సిబ్బంది మరింత పెంచాల్సిన అవసరముందని తెలిపారు. సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎస్సిజెడ్ఐఇఎఫ్) అధ్యక్షులు కె.సతీష్ ప్రారంభోపన్యాసం చేస్తూ ఎల్ఐసికి దేశంలో రూ.47 లక్షల కోట్ల ఆస్తులు ఉన్నాయని, గత ఏడాదితో పోలిస్తే 10 శాతం బిజినెస్ పెరిగిందని తెలిపారు. క్లెయిమ్లు 99 శాతం పరిష్కరించి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఎల్ఐసి బలోపేతానికి కృషి చేసే రాజకీయ పార్టీలను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ సభలో వైజాగ్ స్టీల్ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఐసిఇయు విశాఖపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్ తీర్మానం ప్రవేశపెట్టగా జిఎస్ఆర్కె.గోవింద్ బలపరిచారు. వేదికపై డివిజన్ ఎస్సి, ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్, ఒబిసి అసోసియేషన్ సెక్రటరీ బి.హరనాథ్, క్లాస్-1 నాయకులు వెంకటరావు, క్లాస్-2 నాయకులు రవికుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు మోహనరావు, ఇన్సూరెన్స్ రంగ నాయకులు ఎం.శ్రీనివాస, కృష్ణమూర్తి, ఏజెంట్స్ సంఘం నాయకులు తిరుమలరావు, ఠాగూర్, వైజాగ్ డివిజన్ పి అండ్ ఐఆర్ మేనేజర్ భగవాన్ ప్రసాద్, ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

అర్హుల ఓట్లు తొలగించడం అప్రజాస్వామికం

- రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ

బిఎల్ఓలతో మాట్లాడుతున్న మాజీ ఎలక్షన్ కమిషనర్

ప్రజాశక్తి - దుగ్గిరాల (గుంటూరు జిల్లా)

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అర్హుల ఓటు తొలగించవద్దని రాష్ట్ర మాజీ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు జిల్లాలోని తన స్వగ్రామమైన దుగ్గిరాలలో ఆయన శనివారం పర్యటించారు. ఇటీవల ఒకే పోలింగ్ కేంద్రంలో 23 ఓట్లు తొలగించారని వచ్చిన ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించారు. ముందుగా గ్రామంలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఓటు కోల్పోయిన ఓటర్లు రాజ్యాంగం ప్రకారం తమ హక్కులు కాపాడాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐదుగురికన్నా ఎక్కువ మంది ఓటు తొలగించే పరిస్థితి ఏర్పడితే త్రిసభ్య కమిటీ విచారణ జరిపిన అనంతరం నిర్ణయం తీసుకోవాలన్నారు. కానీ ఫారం-7ని దుర్వినియోగం చేసి వివక్షతో ఓట్లు తొలగించారని విమర్శించారు. అక్రమంగా ఓట్లు తొలగించిన వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందని ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని ఉద్యోగులను హెచ్చరించారు. ఉద్యోగులు కూడా విధులు ఎక్కడ నిర్వహిస్తున్నా తమ సొంత ఊళ్లలో ఓటు హక్కు కలిగి ఉండడం మంచి విషయమని, అయితే వారు అక్కడ ఉండడంలేదన్న కారణంగా ఓట్ల తొలగింపు సరికాదని తెలిపారు.



అన్నే అనసూయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

మనువాదుల పాలనలో రాజ్యాంగానికి ప్రమాదం

- అన్నే అనసూయ వర్ధంతి సభలో ఐద్వా నేత రమాదేవి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దేశంలో మనువాదులు అధికారంలోకి రావడంతో లౌకిక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. ఐద్వా సీనియర్ నేత అన్నే అనసూయ వర్ధంతి సందర్భంగా శని వారం ఏలూరులోని ఉద్దరాజు రామం భవనంలో 'రాజ్యాంగం మనువాదం మహిళలు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. తొలుత అన్నే అనసూయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.హైమావతి అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా రమాదేవి హాజరై, మాట్లాడారు. మహిళలు, మైనార్టీలు, దళితులపై బిజెపి మతోన్మాద శక్తులు దాడులు చేస్తోందని విమర్శించారు. ప్రజలు తినే ఆహారం, మహిళలు వేసుకునే బట్టలపై ఆంక్షలు పెడుతోందన్నారు. దేశాన్ని వెనుకకు తీసుకెళ్లాలని బిజెపి తిరిగి చూస్తోందని విమర్శించారు. మనువాదంలో మహిళలు, దళితులు, గిరిజనులకు రక్షణ లేదని, మహిళను వంటింటికే పరిమితం చేయాలని చూస్తోందని తెలిపారు. అటువంటి మనువాదాన్ని తిరిగి సమాజంపై రుద్దాలని బిజెపి చూస్తోందని, ఇటువంటి సమయంలో ప్రజలంతా, ముఖ్యంగా మహిళలంతా బిజెపి విధానాలను తిప్పికొట్టాలని కోరారు. గుజరాత్ రాష్ట్రంలో బిల్కిస్ బానోలో నిండు గర్భిణిపై అత్యాచారం చేసిన ఘటనలో జైలుకు వెళ్లిన దుర్మార్గులను బిజెపి విడుదల చేయించిందని గుర్తు చేశారు. మహిళలు, ప్రజా సమస్యలపై అన్నే అనసూయ అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.శ్యామలారాణి తదితరులు మాట్లాడారు. ఐద్వా, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, అన్నే అనసూయ కుమార్తె అన్నే కల్పన, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు

త్వరలో భవిష్యత్ కార్యాచరణ : చంద్రబాబు

- దుర్గమ్మను దర్శించుకున్న మాజీ సిఎం దంపతులు

ప్రజాశక్తి- వన్టౌన్ (విజయవాడ)

ఆలయాల దర్శనం అనంతరం తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి శనివారం విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం చేయించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి దుర్గమ్మ చిత్రపటం అందజేశారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ పూర్వ వైభవం వచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా ఆశీర్వదించాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు. మానవ సంకల్పం నిమిత్తం దేవుని ఆశీస్సుల కోసం దేవాలయాల దర్శనాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఆదివారం సింహాచలం, 5న శ్రీశైలం దర్శనాల అనంతరం దర్గాకు వెళతానని తెలిపారు. ఈ నాలుగు రోజులూ రాజకీయాలు మాట్లాడనని చెప్పారు. ఈ కలియుగంలో త్వరగా ప్రతిదీ మర్చిపోతామని, ఇబ్బంది పెడితే మాత్రం మర్చిపోబోమని అన్నారు. తాను కష్టకాలంలో ఉన్నప్పుడు తనకు మద్దతుగా గచ్చిబౌలీలో ఐటి ఉద్యోగుల ర్యాలీ నిర్వహించారని, భారతీయులంతా స్పందించారని, విదేశాల్లో సైతం తన కోసం ప్రార్థించారని పేర్కొన్నారు. తమ శేషజీవితం ప్రజలకే అంకితమన్నారు. చంద్రబాబు వెంట విజయవాడ ఎంపి కేశినేని నాని, ఎంఎల్సిలు అశోక్బాబు, పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, నెట్టెం రఘురాం, టిడిపి నాయకులు బుద్ధా వెంకన్న, బోండా ఉమా, బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, జనసేన నాయకులు పోతిన వెంకట మహేష్ తదితరులు ఉన్నారు.

ప్రజాసైన్స్ ప్రచారానికి సోషల్ మీడియా

- జెవివి అధ్యక్షులు గేయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాను వినియోగించాలని జనవిజ్ఞాన వేదిక(జెవివి) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం గేయానంద్ అన్నారు. జనవిజ్ఞాన ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగనున్న సోషల్ మీడియా వర్క్షాప్ను శనివారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, శాస్త్రీయత, వైవిధ్యం అనేవి సైన్స్కు మౌలికమైన అంశాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కార్పొరేట్లు తమ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం సైన్స్ను దుర్వినియోగపరుస్తూ సూడో సైన్స్ను, మూఢ నమ్మకాలను ప్రోత్సాహించేందుకు సోషల్ మీడియాను అవకాశంగా తీసుకొని ప్రచారం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు మాట్లాడుతూ సైన్స్ అభివృద్ధి చెందడానికి ప్రశ్నించేతత్వం, పరిశీలించే గుణం మూల భావనలని చెప్పారు. తాత్విక భావనలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. జెవివి సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ జయప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శివర్గ సభ్యులు జి మురళీధర్, కెవివి సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విప్రో కన్స్యూమర్ రూ.250 కోట్ల స్టార్టప్ ఫండ్

బెంగళూరు : విప్రో కన్స్యూమర్ కేర్ వెంచర్స్ స్టార్టప్లకు మద్దతును ఇవ్వడానికి మరోమారు ప్రత్యేకంగా ఫండ్ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. రూ.250 కోట్లను తమ వెంచర్ ఫండింగ్కు అందిస్తున్నట్లు పేర్కొంది. దీంతో భారత్ సహా ఆగ్నేయాసియాలో వినియోగదారుల స్టార్టప్లలో పెట్టుబడి పెట్టడం, మద్దతు ఇవ్వనున్నట్లు పేర్కొంది. వినియోగదారుల అవసరాలను తీర్చే లక్ష్యంతో ఏర్పాటయ్యే వినూత్న సంస్థలలో పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది.

మైనారిటీ వాటా విధానాన్ని (25 శాతం వరకు) అవలంబిస్తామని తెలిపింది. అవసరమైన విధంగా స్టార్టప్లకు సహాయం, వృద్ధి కోసం తమ వ్యూహాన్ని కొనసాగిస్తామని విప్రో కన్స్యూమర్ కేర్ - వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సమిత్ కేషన్ తెలిపారు.

వ్యక్తిగత సంరక్షణ, చర్మ సంరక్షణ, గృహ సంరక్షణ, ఆరోగ్యం, ఆహారం, సువాసనలు, వ్యక్తిగత సంరక్షణ మొదలైన వాటిలో పనిచేసే సంస్థలపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. ఈ సంస్థను నాలుగు సంవత్సరాల క్రితం రూ.200 కోట్ల పెట్టుబడితో ప్రారంభించారు. ఇప్పటి వరకు 10 పెట్టుబడులు పెట్టింది.

అన్న క్యాంటీన్ల రద్దు అన్యాయం

- యువగళంలో నారా లోకేష్

పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న లోకేష్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి ప్రారంభమై పెద్దాపురం, పిఠాపురం, యు.కొత్తపల్లి మీదుగా ఉప్పాడ వరకు సాగింది. పలుచోట్ల నిర్వహించిన సభల్లో ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, బిసి, దళిత సంఘాల నేతలు లోకేష్ను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారని విమర్శించారు. రకరకాల నిబంధనలు విధించి ప్రయివేటు విద్యాసంస్థలను జె ట్యాక్స్ కోసం వేధించి వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కరోనా సమయంలో ప్రయివేట్ టీచర్లను ప్రభుత్వం ఆదుకోకపోవడంతో కూలి పనులకు వెళ్లిన సంఘటనలు అనేకం ఉన్నాయని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రయివేటీ టీచర్లు, లెక్చరర్లకు ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం బిసిలను అణచివేయడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక బిసిలపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దళితుల వద్ద లాక్కున్న భూములను తిరిగి వారికే అప్పగించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రద్దు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామన్నారు. ఎస్సి, ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని, దళితులను వేధించిన వారిపై కఠిన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముస్లింల సంక్షేమాన్ని వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పాదయాత్రలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్.వర్మ, జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్ఛార్జ్ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నధి బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆసక్తి వ్యక్తపరుచు పొడిగింపు ప్రకటన

మెసర్స్ నధి బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో తేది: 16 నవంబర్, 2023నాటి ఆసక్తి వ్యక్తపరుచు ఆహ్వాన ప్రకటనకు సంబంధించి, ఆసక్తి వ్యక్తపరుచుట దాఖలుచేయుటకు చివరి తేది **అనగా., 02 డిసెంబర్, 2023 నుండి 12 డిసెంబర్, 2023కి పొడిగించబడినది.**

తదుపరి తేదీలు మరియు అర్హతా నియమావళిను వెబ్సైట్ **www.t-ipe.com** లేదా ఇమెయిల్ ద్వారా **cirp.nadhibioproducts@gmail.com** వద్ద/**jain_cp@yahoo.com** వద్ద పొందవచ్చును.

సం/-
చంద్ర ప్రకాశ్ జైన్,
పూర్తికాలపు డైరెక్టర్,
మెసర్స్ ట్రూ ఐపిఇ ప్రైవేట్ లిమిటెడ్
మెసర్స్ నధి బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క
రీసొల్యూషన్ ప్రొఫెషనల్
ఐబిబిఐ నం. ఐబిబిఐ/ఐపిఇ-0151/ఐపిఎ-1/2023-24/50052.

తేది: 02 డిసెంబర్, 2023
ప్రదేశం: హైదరాబాద్

FORM NO.14
{See Regulation 33(2)}
OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/377/2019 **03.10.2023**

Canara Bank, Chandramouli Nagar, Guntur District.
Versus
M/s Sri Venkatadri Traders & others

To
(CD-1) M/s Sri Venkatadri Traders, Rep. by Smt. Ponnaganti Sambrajyam, D No. 19-10-9, Mahalakshmipuram, Etukuru Road, Guntur District.
(CD-2) Smt Ponnaganti Sambrajyam, W/o Sri. Ponnaganti Srinivasa Rao, D No. 2-12-3/15/2, Cement Road, Ramasastry Thota, Sata, Balagaruvu, Guntur District.
(CD-3) Sri. Ponnaganti Srinivasa Rao, S/o Govindaraju, D No. 2-12-3/15/2, Cement Road, Ramasastry Thota, Sata, Balagaruvu, Guntur District.
(CD-4) Smt. P Krishnaveni, W/o Sri. Srinivasa Rao, D No. 2-12-3/15/2, Cement Road, Ramasastry Thota, Sata, Balagaruvu, Guntur District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/630/2017** an amount of Rs. 1,32,00,123/- (Rupees one crore thirty two lakhs one hundred and twenty three only) minus Rs. 36,99,000/- on 18.07.2017 along with pendentellite and future interest @ 9.95% p.a. compounded with quarterly rests from 07.07.2017 till realization / date of payment and costs of Rs. 1,89,000/- (Rupees one lakh eighty nine thousand only) has become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **11.12.2023** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
(Given under my hand and the seal of the Tribunal, on this day 03rd October 2023)
(Avasarala Anil), Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

FORM NO.14
{See Regulation 33(2)}
OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/375/2019 **03.10.2023**

Canara Bank, Chandramouli Nagar, Guntur District.
Versus
M/s Lakshmi Narayana Cotton Traders & others

To
(CD-1) M/s Lakshmi Narayana Cotton Traders, Rep. by its Pro. Sri. Ravi Chandraiah and others, Flat No. 106, Rose Block, Brundavan Enclave, D S Nagar, Etukuru, Guntur District.
(CD-2) Sri. Ravi Chandraiah, S/o Venkata Narayana, Flat No. 106, Rose Block, Brundavan Enclave, D S Nagar, Etukuru, Guntur District.
(CD-3) Mrs. Ravi Adi Lakshmi, W/o Sri. Ravi Chandraiah, Flat No. 106, Rose Block, Brundavan Enclave, D S Nagar, Etukuru, Guntur District.
(CD-4) Sri. Veladi Malkondaiah, S/o Muinelah, Flat No. 106, Rose Block, Brundavan Enclave, DS Nagar, Etukuru, Guntur District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/631/2017** an amount of Rs. 1,98,25,484/- (Rupees one crore ninety eight lakhs twenty five thousand four hundred and eighty four only) along with pendentellite and future interest @ 11.70% p.a. compounded with quarterly rests from 07.07.2017 till realization / date of payment and costs of Rs. 1,89,500/- (Rupees one lakh eighty nine thousand and five hundred only) has become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **11.12.2023** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
(Given under my hand and the seal of the Tribunal, on this day 03rd October 2023)
(Avasarala Anil), Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: మహీంద్రా హోమ్ ఫైనాన్స్, యూనిట్ నం. 203, అమిత్ బిల్డింగ్, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమణి జంక్షన్, అగ్నిమాపక కేంద్రం ఎదురుగా, L.B.S మార్గ్, కమణి, కుర్లా వెస్ట్, ముంబై - 400 070.
ప్రాంతీయ కార్యాలయం: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No. 54-1/2D, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, N.H-5వ రోడ్డు, విజయవాడ - 520008.

స్థిరాస్తి వేలం కమ్ అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 తోపాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూలు నెం. 8(6) మరియు 9(1) తోకూడిన పరిధిలో రుణగ్రహీత/లు నుండి బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు స్వాధీన పరచుకున్న దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి **"ఎక్కడ ఉన్నది అక్కడ" "ఏమి ఉంటే అది"** మరియు **"అక్కడ ఏమి ఉంటే అది"** ప్రాతిపదికపైన క్రింద వివరించిన ఫిజికల్ స్వాధీనతా స్థిరాస్తి దిగువ ఇవ్వబడిన వివరాలు ప్రకారం కొనుగోలు చేయుటకు ఆసక్తి కలవారి నుండి ఆఫర్లు సీల్డు కవరులో క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తము	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర	ధరావతు సొమ్ము (EMD)
లోను అకౌంట్ నెం XSEMGUN00477155 గుంటూరు బ్రాంచి **1. కాశీవిశ్వనాథ్ ఇడుపులపాటి** (రుణగ్రహీత) డి.నెం.315, బ్లాకు నెం. 04, డోర్ నెం. 4-26, రామాలయం దగ్గర, మేడికొండూరు గ్రామం & మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522438. **2. శివ పార్వతి ఇడుపులపాటి** (సహ-రుణగ్రహీత) ఇంటి నెం. 4-25, మేడికొండూరు గ్రామం & మండలం, గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్-522438. **3. కొప్పుల మాధవి** (హామీదారు) ఫ్లాట్ నెం.402, ఎమరాల్డ్ హౌస్, జీడిమెట్ల, కుతుబుల్లాపూర్, న్యూ లిటిల్ ఫ్లై హై స్కూల్ దగ్గర, సికింద్రాబాద్, తెలంగాణ- 500056.	01.07.2022 రూ.12,13,782/- 05.06.2022 నాటికి బాకీ	గుంటూరు జిల్లా, ఫిరంగిపురం సబ్-రిజిస్ట్రార్, మేడికొండూరు గ్రామ పంచాయతి పరిధిలో డి. నెం.315, బ్లాకు నెం.04, డోర్ నెం.4-26, వద్ద నున్న ఎ.30.06 సెంట్లు విస్తీర్ణం గ్రౌండ్, 1st, 2nd ఫ్లోర్ బిల్డింగ్ కు సరిహద్దులు: **తూర్పు:** నెలకుదిటి సాంబశివ రావు తండ్రి శేషగిరిరావు గారి ఆస్థి, **దక్షిణం:** నెలకుదిటి ముళ్ల మురయ్య గారి ఆస్థి, **పడమర:** నెలకుదిటి వీరాంజనేయులు &ముళ్ళ మురయ్య గారి ఆస్థి, **ఉత్తరం:** బజారు రోడ్డు. ఈ హద్దుల పరిధిలో ఎకరా 0.07 సెంట్లు లేదా 337 చ.గ.ల స్థలంలోని నివాస భవనము, గ్రౌండ్, మొదటి మరియు 2వ అంతస్తు.	**రూ. 44,76,861/-** (రూ. నలభై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల అరవై ఒకటి మాత్రమే)	**రూ. 4,47,686/-** (రూ. నాలుగు లక్షల నలభై ఏడు వేల ఆరు వందల ఎనభై ఆరు మాత్రమే)

నియమ నిబంధనలు :

(1) నిర్ణీత టెండరు ఫారంలో బయాన తోసహా సీల్డు ఆఫర్లు పైన తెలిపిన రీజినల్ ఆఫీసు చిరునామాకు దాఖలు చేయు ఆఖరు తేది **18/12/2023.** [illegible] (2) [illegible] **20/12/2023** ఉ.గం. 11.00 [illegible] (3) స్థిరాస్తి తనిఖీ తేది **15/12/2023** ఉ.గం. 10.00 - సా.గం.5.00 మధ్యన. (4) [illegible]

ప్రదేశం: గుంటూరు
తేది: 03.12.2023
సం/- అధీకృత అధికారి
మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

లాలిపాట

'ఎదగాలి ఇంతకు ఇంతై ఈ పసికూన/ ఏలాలి ఈ జగమంతా ఎప్పటికైనా/ మహరాజులా జీవించాలి నిండు నూరేళ్లు' అంటూ తన బిడ్డ నూరేళ్లు బతకాలని, జగమంతా ఏలాలని కోరుకుంటున్న తల్లి మనసును ఆవిష్కరిస్తాడొక కవి. నిజానికి ఏ తల్లి అయినా ఇదే కోరుకుంటుంది. తన లాలిపాటలో ఎందరో వీరులను, అద్భుత ప్రపంచాన్నీ పరిచయం చేస్తుంది. ఆ తల్లి పాడే లాలిపాట ధ్వని చాలా లోతైనది. ఇది ప్రకృతి అంతా పరుచుకున్న దృశ్యరూపం. 'యుద్ధం విలాపాలను, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమం గురించి మనం విలపించాలి. కానీ, భారీ స్థాయిలో విధ్వంసం ఎదుర్కొంటున్న గాజా పిల్లలు అత్యంత ప్రమాదకరంగా వున్నారని లాలిపాటలు పాడదాం. అది వారి జీవితాలకు, కలలకు రక్షణవుతుంది. స్థానభ్రంశం చెందినా, అజ్ఞాతవాసం చేయాల్సివచ్చినా...లాలిపాట వారిని సొంతగడ్డకు చేర్చుతుంది. చిన్ననాటి జ్ఞాపకాలను సజీవంగా వుంచుతుంది. సుస్థిర పాలస్తీనా భవిష్యత్తుకు హామీగా వుంటుంది. పాలస్తీనా శరీరమైతే, గాజా... పిల్లల మెరిసే కళ్లు. పాలస్తీనా ఒక పాట అయితే, గాజా ఒక లాలిపాట. పాలస్తీనా వలసవాద వ్యతిరేక పోరాటమైతే, గాజా దాని చివరి సహనం. జీవితం-మరణం మధ్య వేలాడుతున్న విరామంలో గాజా మన కాలపు లాలిపాట. పాలస్తీనా కోల్పోయిన శరణార్థుల ఇంటి రూపకం. గాజా అనేక జీవితాల ప్రతిఘటన యొక్క ఆశ' అంటూ- పాలస్తీనా తల్లుల హృదయఘోష ఈ లాలిపాట.

పాలస్తీనా ఓ నెత్తుటి ప్రవాహం. సొంత గడ్డ మీదే శరణార్థులుగా మిగిలిపోయిన దైన్యం వారిది. మాతృభూమిపై మమకారం, తిరిగి దక్కించుకోవాలనే పట్టుదలతో ఎన్ని దెబ్బలు తిన్నా... త్యాగాలు చేస్తూ పోరాడుతున్నారు. 'ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం/ నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం' అంటాడు శ్రీశ్రీ. శత్రువుది సామ్రాజ్యవాద బలాన్ని దన్నుగా చేసుకున్న కండకావరం అయితే, పాలస్తీనియులది ఆత్మస్థైర్యం. పొరుగు దేశాల్లో తలదాచుకొంటూ... దేశం కోసం పోరాటం చేయడం పాలస్తీనా ప్రజలకే సాధ్యం. కాళ్ల కింద నేల ఉంటే నిలదొక్కుకొని, నిలబడి పోరాటం చేయొచ్చని, విజయం సాధించవచ్చని చైనా, వియత్నాం ప్రజలు నిరూపించారు. కానీ, పుట్టిన గడ్డపై నిలువ నీడలేక, కాళ్ల కింద నేల కోసం, అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం పోరాడాల్సిన రావడం చరిత్రలో అత్యంత విషాదం. వీరిది ధర్మాగ్రహం. ఏండ్ల తరబడి కొనసాగుతున్న అణచివేతకు ప్రతిఘటన. ఈ ప్రతిఘటన లాలిపాట రూపంలో పాలస్తీనా అంతటా ప్రతిధ్వనిస్తుంది. తల్లిదండ్రులను కోల్పోయిన నవజాత శిశువులను, కాళ్లు, చేతులు కోల్పోయిన చిన్నారులను, శిథిలాల మధ్య శకలంలా చిక్కి రక్తమోడ్చుతున్న శరీరాలను మేల్కొలుపుతుంది. మాతృభాష మీద, మాతృభూమి మీద మమకారాన్ని రగుల్కొల్పుతుంది. అందుకే అక్కడి బిడ్డలు ఉగ్గుపాలతోటే ప్రతిఘటనను లాలిపాటగా ఒంటబట్టించుకుంటారు. కొనఊపిరి వున్నా... మాతృభూమి రక్షణ కోసం ప్రాణాలను ఉగ్గబట్టుకుంటారు.

లాలిపాట-తల్లి, బిడ్డ, అమ్మమ్మ మధ్య పెనవేసుకున్న ఓ రాగ బంధం. యుద్ధంలో ఇద్దరు నిశ్శబ్ద బాధితులు - మహిళలు, పిల్లలు. ఈ కారణంవల్లే... లాలిపాట యొక్క ప్రతిఘటన అంత తీవ్రంగా వుంటుంది. అది మరణంలో కూడా చనిపోవడానికి నిరాకరిస్తుంది. పాలస్తీనా ప్రజల మనుగడలో, అస్తిత్వంలో, మాతభూమిలో నిలువ నీడ కోసం సాగించే పోరాటం ప్రతిఘటన రూపం. సామ్రజ్యవాదం చేసిన గాయాలను భరించి, ప్రతిఘటించే శక్తులుగా పాలస్తీనాలోని ప్రతి తల్లీ లాలిపాట పాడుతోంది. అక్కడ ఎగసే ధూళిలో, చిందే రక్తంలో ధ్వనిస్తుంది. అనాథలైన తన బిడ్డలను మాతృభూమి సాధనకు సన్నద్ధమవ్వమంటుంది. 'అతను ఎన్నుకున్న బాట/ అందరికీ వెలుగు బాట/ అటు చూడండి పాలస్తీనా దేశభక్తుణ్ణి/ బతుకుతూనే, ప్రాణాలు విడుస్తూనే/ నిటారుగా నిలబడ్డవాడు/ పోరాడుతూనే వాస్తవం గ్రహిస్తాడు/ పోరాడుతూనే రేపు గురించి కలలు కంటాడు' అంటాడు విలియం రెవేలి. కళ్ళ ముందే శత్రువు తన పిల్లల్ని నిలువునా చీరేస్తూంటే, తన ఇల్లు కనుమరుగైందని తెలిసి కూడా నిటారుగా నిలబడి పోరాడతాడు. 'ఓ అన్యాయమా!/ నా కన్నీళ్ళు - భయం వల్ల వచ్చింది కావు/ నా కన్నీరు- మాతృదేశం కోసం' అని 1937 నాటి పాలస్తీనా 'ఖైదీ గీతం' నేటికీ పోరాట స్ఫూర్తినిస్తూనే ఉంది. ఎందరో తల్లుల గర్భశోకం లాలిపాటై జ్వలిస్తూనే వుంటుంది.

మంచి మాట

విజ్ఞానాన్ని పొందాలనుకుంటే దానికై పరిశ్రమించక తప్పదు. శ్రమపడటం అన్నది జీవన సూత్రం.

- జాన్ రస్కిన్,
ఆంగ్ల రచయిత, తత్వవేత్త.

ఎగ్జిట్ లెక్కలు ఏ మేరకు నిజం ?

ప్రస్తుతం



ఓటింగు, కౌంటింగు మధ్యలో ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్ అనే మరో మధ్యంతర దశ ప్రవేశించింది. అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఇప్పుడు మన ముందు ఆవిష్కరించబడ్డాయి. అంతకంతకూ విస్తరించిన ఈ మధ్యంతర ఘట్టానికి రాజ్యాంగ పరంగా గానీ, రాజకీయ విలువ గాని లేకున్నా ప్రజల, పార్టీల ఉత్సుకతను పెంచేస్తున్నది. పోలింగు ముగిసీ ముగియక ముందే పోటాపోటీగా వెలువడే ఈ ఎగ్జిట్ ఫలితాలు ఒక ప్రీ కౌంటింగ్ ప్రహసనంగా తయారైనాయి. ఒపీనియన్ పోల్స్, సర్వేలు అన్నవి విస్తరించిన కొద్దీ ఎగ్జిట్ పోల్స్ కూడా అనివార్య ఘట్టంగా మారాయి. సోషల్ మీడియా, మీడియా, మార్కెటింగ్ ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్రలోకి మారాక వ్యాపారపరంగానూ ఇదో వ్యవస్థగా తయారైంది. ఆ యా పార్టీల కమిటీలు, నాయకత్వాలు, సమావేశాలు గాక వ్యూహకర్తలే ఎన్నికల విధానాల నిర్ణాయకులైనందువల్ల తమ పాత్రను చూపించుకోవడానికి కూడా వారికి దశలవారీ సాధనాలుగా ఇవన్నీ అక్కరకు వస్తున్నాయి. ఇదిగాక భారీ బెట్టింగుల కోసం కూడా అనేక వలలు. ఇన్ని వ్యూస్, ఇన్ని క్లిక్స్, ఇన్ని లైక్స్, విజిటర్స్ అంటూ చూపించడం క్లయింట్లయిన రాజకీయ పార్టీలనూ అభ్యర్థులనూ ఒప్పించే ప్రక్రియగా మారింది. 1990లలో ప్రణయ్ రాయ్ ఎన్‌డిటివి టీం భారతీయులను దగ్గర చేసిన ఈ ప్రక్రియ ఇప్పుడు అచ్చంగా వ్యాపార రాజకీయ పోటీగా మారింది. సాంకేతికంగా దాని పరిమితులు ఒక క్రమపద్ధతిలో నిర్వహించినా వుండే తేడాలు ఒకటైతే అచ్చమైన వ్యాపారంగా మారాక దీని ప్రామాణికత అసలే ప్రశ్నార్థకమవుతున్నది. చాలాసార్లు నిజమైనా కొన్ని సార్లు ఘోరంగా దెబ్బ తిన్నా ఎగ్జిట్ పోల్స్ చర్చను మాత్రం దాటేయగల స్థితి ఇప్పుడు లేదు. ఎగ్జిట్ అనుకూలంగా వచ్చిన వారు ఆనందిస్తే, రాని వారు అసహనానికి గురైతే ఎటొచ్చీ పూర్తి ఫలితాల కోసం వేచి చూడడం అనివార్యమే అవుతుంది. కాకపోతే ఈలోగా మీడియా చర్చలకూ పార్టీల పరస్పర సవాళ్లకు మరో కొత్త అస్త్రం దొరికినట్టయింది.

తెలకపల్లి రవి

తెలంగాణలో ప్రభుత్వ మార్పు?

తెలంగాణలో అత్యధిక ఎగ్జిట్లు కాంగ్రెస్‌కు ఆధిక్యతను సూచిస్తున్నాయి. వాటిలో పరస్పర తేడాలు చూడొచ్చు. అదే సమయంలో మూడు నాలుగు సంస్థలు బిఆర్‌ఎస్‌కే మెజార్టీ వస్తుందని చెప్పినవీ వున్నాయి. కానీ వాటిని పెద్దగా పరిగణనలోకి తీసుకోవడం లేదు. హంగ్ వస్తుందని కూడా సూచనలు వున్నాయి. కాని ఎక్కువ భాగం కాంగ్రెస్‌కే ఇచ్చాయి గనక, అంతకు ముందు నుంచి ఈ మాట వినిపిస్తున్నది గనక బిఆర్‌ఎస్ ఓటమి తప్పదనే తరహాలో చర్చలు నడుస్తున్నాయి. ఆ పార్టీ నేత కెటిఆర్ మాత్రం ఎగ్జిట్లు చెత్త అని తాము 70 స్థానాలు తెచ్చుకుంటామని ప్రకటిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బిఆర్‌ఎస్‌కు 25 కంటే రానివ్వబోమంటున్నారు. ఇక బిజెపి నేతలైతే హంగ్ అంచనాలు కొనసాగిస్తున్నారు. హంగ్ వస్తే బిఆర్‌ఎస్, బిజెపి మద్దతు తీసుకుంటుందా అనేది ఒక ప్రశ్న అయితే...కాంగ్రెస్ తన ఎమ్మెల్యేలను నిలబెట్టుకోవడం సవాలవుతుందనే అభిప్రాయాలున్నాయి. ఇప్పటికే ఆ పార్టీ ఎమ్మెల్యేలను శిబిరాలకు తరలిస్తున్నట్టు సమాచారం. కర్ణాటకలో ఇలాంటి వ్యవహారాలలో ఆరితేరిన ఉప ముఖ్యమంత్రి, రేవంత్ సన్నిహితుడు డి.కె.శివకుమార్ ఆ పనిలో పడ్డారని అంటున్నారు. ఈ నాటకీయ పరిణామాల మధ్య ఎవరి లెక్కల్లో వారు మునిగి తేలుతున్నారు.

చత్తీస్‌గఢ్ లోనూ కాంగ్రెస్ ఏదో విధంగా అధికారం నిలుపుకోగలుగుతుందని ఎగ్జిట్లు చాలావరకూ చెబుతున్నాయి. అలాగే బిజెపి మొదటి నుంచి ఎక్కువ ఆశ పెట్టుకున్న రాజస్థాన్‌లో దానికి అనుకూలత కనిపిస్తుంది. కానీ కాంగ్రెస్ కూడా దగ్గరలోనే వుంది. ఇక మధ్యప్రదేశ్‌లో ఎవరు గెలుస్తున్నారన్న దానిపై పరస్పర తేడాలతో అంచనాలు వెలువడ్డాయి. కొన్ని కాంగ్రెస్‌కు, కొన్ని బిజెపికి మొగ్గు చూపాయి. మిజోరాం లోనూ ఎంఎన్ఎఫ్ పెద్ద పార్టీగా వుండగా దాని తర్వాత జెడ్‌పిఎం, కాంగ్రెస్ వున్నాయి. ఈశాన్యంలో తాను బాగా బలపడ్డానని చెప్పే బిజెపి ఇక్కడ కూడా ఒకటి రెండు సీట్లకు పరిమితమైనట్టు ఎగ్జిట్లు అంటున్నాయి. రాజకీయంగా ప్రధాని మోడీ మంత్రజాలం పెద్దగా పని చేయలేదన్నది ఈ సర్వేలన్నిటిలోనూ విదితమవుతున్నది. కాంగ్రెస్ పట్ల మొగ్గు పెరిగినా పోటాపోటీగానే వున్నట్లు కనిపిస్తుంది. కాంగ్రెస్ నేతల కలహాలు, లౌకిక పార్టీల విశాల ఐక్యతకు ఆ పార్టీ సహకరించకపోవడం వల్ల ప్రతి చోటా సందిగ్ధతే కొనసాగుతుందనిపిస్తుంది. లోక్‌సభ ఎన్నికల ముందు ఇది బిజెపికి ఓటర్ల హెచ్చరికగానే భావించాల్సి వుంటుంది.

జాతీయంగా గత ప్రహసనాలు

ఏమైనా మౌలికంగానే ఇవి పరిశీలనలే గానీ ఫలితాలు కావు. సర్వేల కన్నా ఎగ్జిట్లకు కొంత వాస్తవికత వుందని అంటుంటారు గాని అదే స్థాయిలో పరిమితులు కూడా వుంటాయి. అందుకే ఎగ్జిట్ ఎగ్జాక్ట్ కాదనే నానుడి ఏర్పడింది. ముందే చెప్పుకున్నట్టు వీటికి ఏ విధమైన ప్రామాణికత ఇవ్వడం కష్టం. స్థూలంగా వాటిలో చెప్పిన వారు గెలిస్తే పర్వాలేదనుకోవడం తప్ప ఎగ్జిట్ లెక్కల ఆధారంగా మరీ లోతుల్లోకి వెళ్లి వ్యాఖ్యలు, విశ్లేషణలు చేయడానికి ఖచ్చితమైన ప్రతిబంధకాలున్నాయి. పైగా గతంలో చాలాసార్లు ఈ ఎగ్జిట్లు తారుమారైన ఉదాహరణలున్నాయి. ఎక్కడిదాకానో ఎందుకు! తెలుగు రాష్ట్రాలలోనే 2018, 2019 ఎన్నికల ఎగ్జిట్లకు, వాస్తవ ఫలితాలకు చాలా తేడాలొచ్చాయి. 2004లో వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్‌డిఎ మళ్లీ ఆధిక్యత సాధిస్తుందని 240 నుంచి 250 స్థానాలు తెచ్చుకుంటుందని ఎగ్జిట్లు చెబితే వాస్తవంలో 187కు పరిమితమైంది. కాంగ్రెస్ కూటమికి 170 నుంచి 205 వస్తాయని చెబితే వాస్తవంలో 216 వచ్చాయి. ఈ ఉదాహరణలలోకెల్లా దారుణమైంది ఉత్తర ప్రదేశ్‌లో 2007లో మాయావతి బిఎస్‌పి పూర్తి మెజార్టీ తెచ్చుకోవడం. చాలామంది బిఎస్‌పి పెద్ద పార్టీగా రావచ్చని అంచనా వేసిన వారు కూడా పూర్తి మెజార్టీ ఊహించలేదు. 117-168 మధ్య ఆమెకు సీట్లు వస్తాయని లెక్కలేయగా వాస్తవంలో ఏకంగా 206 తెచ్చుకుని అయిదేళ్లు పాలించారు. 2014లో మోడీకి అనుకూలత చూపినా బిజెపికి మెజార్టీ వస్తుందని చెప్పలేకపోయాయి. ఒకరు మాత్రం 300 వస్తాయని చెప్పింది నిజం కాలేదు. ఆ తర్వాత 2015లో బీహార్‌లో నితీశ్ కుమార్ బిజెపితో విడగొట్టుకుని ఆర్‌జెడి తో కలసి పోటీ చేసినప్పుడు కూడా ఆ కూటమి ఘన విజయం ఎగ్జిట్లకు అందలేదు. 2017లో యు.పి లో యోగి మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా ఎగ్జిట్లు పూర్తి ఆధిక్యతను పసిగట్టలేకపోయాయి. కొన్నిసార్లు పూర్తి విరుద్ధంగా వచ్చాయి. కేరళలో గతసారి మాత్రం పినరయి విజయన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని దాదాపు అన్ని ఎగ్జిట్లు అంచనా వేశాయి. ఎగ్జిట్లు నిజమైతే ఎవరూ మాట్లాడుకోరు, తప్పయితే మాత్రం దాడి చేస్తారని సర్వే సంస్థలు అంటుంటాయి. అయితే పాలకవర్గ పార్టీలు సర్వేలను కూడా ప్రచారాస్త్రాలుగా మార్చుకోవడం వల్లనే ఈ సందేహాలు పెరుగుతున్నాయి. బిగ్ డేటాతో తిమ్మిని బమ్మిని చేస్తామనే వ్యూహకర్తలు అడ్వర్టయిజింగ్ ఏజన్సీలు ప్రజాభిప్రాయ ప్రకటనను ప్రహసనంగా చేశాయి. కార్పొరేట్ సంస్థల ప్రవేశం మరింత గందరగోళానికి దారితీసింది. 1980లో ఇందిరా గాంధీ పునరాగమన ఎన్నికలతో మొదలై ఆమె హత్యానంతరం 1984 ఎన్నికలలో రాజీవ్‌గాంధీ హయాంలో ఈ మార్కెటింగ్ విజృంభించింది. 2013 మోడీ అభ్యర్థిత్వం నాటికి పరాకాష్టకు చేరింది. కార్పొరేట్ కాన్సెప్టులు, క్యాచీ క్యాంపైన్లు ఓటర్లపై ప్రయోగించబడుతున్నాయి. బెట్టింగ్ సర్వేలు కలిపిన వ్యాపార సామ్రాజ్యాలేర్పడ్డాయి. 2018లో రేపు తెలంగాణ పోలింగ్ అనగా ఒకరోజు ముందు అత్యంత హాస్యాస్పదమైన సర్వే విడుదల చేసిన మాజీ ఎంపీని, ఉదంతాన్ని ఎవరు మర్చిపోగలరు? ఈ ధోరణి ముదిరిపోయి ఉప ఎన్నికలకు కూడా సర్వే సంస్థలను రంగంలోకి దించడం, ముందే ఒక క్రమపద్ధతిలో ప్రచారం చేయడం అంచనాలు వదలడం పరిపాటిగా మారింది. పార్టీల పోటీ కాస్తా సర్వే సంస్థల పోటీగా మారింది.

> **ఏమైనా మౌలికంగానే ఇవి పరిశీలనలే గానీ ఫలితాలు కావు. సర్వేల కన్నా ఎగ్జిట్లకు కొంత వాస్తవికత వుందని అంటుంటారు గాని అదే స్థాయిలో పరిమితులు కూడా వుంటాయి. అందుకే ఎగ్జిట్ ఎగ్జాక్ట్ కాదనే నానుడి ఏర్పడింది. ముందే చెప్పుకున్నట్టు వీటికి ఏ విధమైన ప్రామాణికత ఇవ్వడం కష్టం. స్థూలంగా వాటిలో చెప్పిన వారు గెలిస్తే పర్వాలేదనుకోవడం తప్ప ఎగ్జిట్ లెక్కల ఆధారంగా మరీ లోతుల్లోకి వెళ్లి వ్యాఖ్యలు, విశ్లేషణలు చేయడానికి ఖచ్చితమైన ప్రతిబంధకాలున్నాయి. పైగా గతంలో చాలాసార్లు ఈ ఎగ్జిట్లు తారుమారైన ఉదాహరణలున్నాయి.**

> **"ఒపీనియన్ పోల్స్, సర్వేలు అన్నవి విస్తరించిన కొద్దీ ఎగ్జిట్ పోల్స్ కూడా అనివార్య ఘట్టంగా మారాయి. సోషల్ మీడియా, మీడియా, మార్కెటింగ్ ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్రలోకి మారాక వ్యాపారపరంగానూ ఇదో వ్యవస్థగా తయారైంది. ఆ యా పార్టీల కమిటీలు, నాయకత్వాలు, సమావేశాలు గాక వ్యూహకర్తలే ఎన్నికల విధానాల నిర్ణాయకులైనందు వల్ల తమ పాత్రను చూపించుకోవడానికి కూడా వారికి దశలవారీ సాధనాలుగా ఇవన్నీ అక్కరకు వస్తున్నాయి."**

వ్యూహకర్తల విన్యాసాలు

ఎగ్జిట్ పోల్స్ ఓటింగు తర్వాత వస్తాయి గనక పార్టీలకు పెద్దగా ఉపయోగపడవు. కానీ సర్వే సంస్థలతో కుదుర్చుకునే ఒప్పందాలలో అవీ భాగంగా వుంటాయి. వాటి వ్యాపారం కోసమే గాక పోటీలో ప్రత్యేకత నిలబెట్టుకోవడానికి కూడా ఏవో చిట్కాలు ప్రయోగించడం కద్దు. మీడియా చర్చల సందర్భంలోనూ ఇతరత్రానూ ఇలాంటివారితో మాట్లాడితే చిత్రమైన సంగతులు చెబుతుంటారు. ఆ యా పార్టీల, ప్రభుత్వాల నాయకులను కలుస్తూ నిరంతర సంబంధాలు నెరుపుతుంటారు. ప్రత్యర్థి పార్టీల తరపున కూడా పని చేస్తుంటారు. ప్రశాంత్ కిశోర్ మోడీకి, రాహుల్‌కి కూడా పని చేయడం విడ్డూరమేమీ కాదు. ఏదైనా తప్పు చెబితే తమ మనుగడకే ముప్పు గనక కావాలని ఎందుకు చెబుతామని వారంటుంటారు. కానీ మీడియా ప్రచారం, సర్వేలు, యాడ్లు అన్నీ కలిసిన ప్యాకేజీలు గనక రకరకాల సేవలు తప్పవు. రాజకీయ మొగ్గులూ వుంటాయి. ఒకప్పుడు ఇలాంటి సేవలందించిన వారెందరో తర్వాత ఆయా పార్టీలలో చేరడం చూస్తాం. ఉదాహరణకు బిజెపి ఎం.పి జీవిఎల్ నరసింహారావు సెఫాలజిస్టుగా పనిచేసిన వారేనని అందరికీ తెలుసు. ప్రశాంత కిశోర్ రాజకీయ పాత్ర కోసం ఎలా తహతహలాడుతున్నదీ చూస్తున్నాం. యోగేంద్ర యాదవ్ విషయం కూడా సెఫాలజిస్టుగా చేసి తర్వాత ప్రజా జీవితంలోకి వచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ ఈ సారి సురేష్ కనుగోలు సేవలు తీసుకుంది. ఆయన కూడా ప్రశాంత కిశోర్‌తో పనిచేసిన వారే. తమాషా ఏమంటే రాహుల్, ప్రియాంకలే గాక రాష్ట్ర నాయకులతో సహా ఎవరు ఎప్పుడు ఏ విషయం లేవనెత్తాలి, ఏ సభలో ఏ సందర్భంలో ఏ అంశం తీసుకెళ్లాలి వంటివి కూడా వీరే నిర్దేశిస్తారట. మాకు సలహాలివ్వడం గాక మేము ఏం చేయాలో కూడా వారే చెబితే ఎలా అంటూ బిఆర్ఎస్ ప్రశాంత్ టీమును పంపేసిందని కెటిఆర్ సూచనగా చెప్పారు. ఎ.పి లో మాత్రం వీరి సేవలు ప్రభుత్వ యంత్రాంగంలోకి కూడా చొరబడుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఇది మార్కెటీకృత ప్రజాస్వామ్యమన్నమాట. ఈ క్రమంలో ఇప్పుడొచ్చిన ఎగ్జిట్ ఫలితాలు మిశ్రమ సంకేతాలిచ్చాయనేది వాస్తవం. నిజమైన ఫలితాలతో ఇవి సరిపోలుతాయా లేదా అనేది మరి కొద్ది గంటలలో కానీ తేలదు. వాస్తవ ఫలితాలకూ ఎగ్జిట్ల ప్రదర్శనకూ మధ్య ఎంత తేడా వుందో, ఎన్ని రకాల తేడా వుందో అప్పుడే తెలుస్తుంది. అయినా ఈ రాజకీయ వ్యాపార క్రీడ మాత్రం ఆగదు.

ఇజ్రాయిల్ దాడి : ప్రమాదంలో వికలాంగుల హక్కులు

సందర్భం

అంగవైకల్యం కలిగినవారి హక్కుల కోసం, సంక్షేమం కోసం 1992 నుండి డిసెంబరు 3ను అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంగా పాటిస్తున్నారు. వికలాంగులను అందరితో కలుపుకోవడం, ఉనికిని ఆమోదించడం, వారి ప్రాతినిధ్య ప్రాధాన్యతను ప్రముఖంగా చూపడమే దీని లక్ష్యం. "వికలాంగుల కోసం, వారి ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఐక్య కార్యాచరణ" అన్నది ఈ ఏడాది థీమ్‌గా వుంది. ఐక్యరాజ్యసమితిలో ఈ డిసెంబరు 1న జరిగిన కార్యక్రమంలో ప్రధానంగా 'శాంతి'పై దృష్టి కేంద్రీకరిస్తూ చర్చలు జరిగాయి. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో ఏ ఒక్కదాన్నైనా సాధించే దిశగా పురోగమించేందుకు తప్పనిసరిగా వుండాల్సిన ముఖ్యమైన అంశం 'శాంతి' అని ఆ కార్యక్రమంలో నొక్కి చెప్పారు. దీర్ఘకాలంగా నలుగుతూ, శాంతియుత పరిస్థితులకు ప్రధాన అవరోధంగా నిలిచిన వివిధ ఘర్షణల్లో ఒకటి పాలస్తీనా ఆక్రమణ సమస్య-ఇజ్రాయిల్ విస్తరణ.

వి. మురళీధరన్

1948లో ఇజ్రాయిల్‌ను ఏర్పాటు చేసేందుకు లక్షలాదిమంది ప్రజలను నిర్వాసితులను చేశారు. ఆక్రమణదారులు పాలస్తీనా భూభాగంలో ప్రధాన భాగాలను నిర్దాక్షిణ్యంగా ఆక్రమించుకోవడమే కాకుండా పాలస్తీనియన్ల మౌలిక మానవావసరాలను, వారి గౌరవాన్ని, హక్కులను, స్వేచ్ఛలను అన్నింటినీ హరించివేస్తూ వారిపై చెప్పరాని భారాలను మోపారు. పాలస్తీనా ప్రజలు మాత్రం ఇజ్రాయిల్ ఆక్రమణకు వ్యతిరేకంగా తమ మాతృభూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం కోసం సుదీర్ఘంగా పోరాడుతూనే వున్నారు. ఇజ్రాయిల్ దాడుల పర్యవసానంగా పాలస్తీనాలో వేలాదిమంది ప్రాణాలు కోల్పోతూ, తీవ్ర గాయాలపాలవుతుండడం దారుణం. అక్టోబరు 7న హమాస్ దాడులకు ప్రతిస్పందనగానే నేటి ఘర్షణలు, యుద్ధమని కొందరు భావించినప్పటికీ...ప్రస్తుతం జరుగుతున్నది ఎంతమాత్రమూ సముచితం కాదు. అప్పటి నుండి నేటి వరకు నిర్దాక్షిణ్యంగా 15 వేల మంది ప్రాణాలు తీశారు.

అత్యంత దారుణంగా అమలవుతున్న ఈ ఆటవిక కార్యకలాపాల్లో మహిళలను, పిల్లలను, వికలాంగులను, రోగులను కూడా వదిలిపెట్టలేదు. మరణించిన 15 వేల మందిలో 6,150 మంది పిల్లలే. వీరిలో నవజాత శిశువులు కూడా వున్నారు. గాజా స్ట్రిప్ "చిన్నారుల సమాధి'గా మారిందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ ఆవేదన వ్యక్తం చేశారు. మరో 242 మంది (వీరిలో 57మంది పిల్లలే) ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో జరిగిన దాడుల్లో మరణించారు. గాజాలో దాదాపు 36 వేల మంది (వారిలో 75శాతం పిల్లలు, మహిళలు), ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో 2,750 మంది తీవ్రంగా గాయపడ్డారు. అంతిమంగా ఈ గాయాలు అంగ వైకల్యానికి దారి తీయవచ్చు. అయితే, పాలస్తీనా నుండి వెలువడిన ఈ గణాంకాల్లో వికలాంగులకు జరిగిన ప్రాణ నష్టాలను నమోదు చేయలేదు. యావత్ పాలస్తీనా జనాభాను తుడిచిపెట్టే లక్ష్యంతో జరుగుతున్న ఈ దాడుల పర్యవసానంగా వికలాంగులుగా మారిన వారి సంఖ్యను కూడా లెక్కించలేదు. పాలస్తీనాలో ఇప్పటికే వికలాంగులైన వారి సంఖ్య ఎక్కువ. నిరంతరంగా కొనసాగుతున్న ఇజ్రాయిల్ దాడులు, యుద్ధ నేరాలు ఇప్పటికే అనేక మందిని పొట్టనబెట్టుకున్నాయి. ప్రాథమిక పాఠశాలలకు వెళ్ళే వయస్సు కలిగిన పిల్లల్లో (5-17 సంవత్సరాలు)15 శాతం మందికి అంగవైకల్యం వుందని పాలస్తీనా సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ (పిసిబిఎస్, 2020) అంచనా వేసింది. వీరిలో వెస్ట్‌బ్యాంక్‌లో 17 శాతం మంది వుండగా, గాజాలో 13 శాతం మంది వున్నారు. మానసిక వైకల్యాలతో బాధపడుతున్న వారి సంఖ్యను ఇందులో చేర్చలేదన్నది గుర్తుంచుకోవాల్సిన అంశం. జనాభాలో పెద్ద సంఖ్యలో ప్రజలను ప్రభావితం చేస్తున్న తీవ్రమైన సమస్యగా దీన్ని భావిస్తున్నారు.

ఇతరులతో పోల్చుకుంటే వికలాంగులను ఈ యుద్ధం (ఘర్షణలు) మరింతగా ప్రభావితం చేస్తున్నదని చెప్పకపోయినా జరుగుతున్నదదే. వీరు ప్రాణాలను కాపాడుకోవడం కూడా మారవచ్చు. వైకల్యాన్ని మరింత దిగజార్చవచ్చు. లేదా కొత్త వైకల్యాలకు దారి తీయవచ్చు. మొత్తమ్మీద సమాజంలో పక్కకు నెట్టివేయడానికి లేదా నిర్లక్ష్యం చేయడానికి దారితీసేలా ప్రభావితం చేస్తుంది. సాధారణ ప్రజలతో పోలిస్తే వికలాంగులపై ఘర్షణల ప్రభావం అనేక రకాలైన పర్యవసానాలకు దారి తీస్తుంది. ఇందుకు వివిధ వ్యవస్థాగతమైన, పర్యావరణపరమైన, దృక్పథాలతో కూడిన అడ్డంకులు కారణాలుగా వుంటాయి. తమ మనుగడ కోసం చేసే పోరాటంలో వికలాంగులకు ఇవి అనుభవంలోకి వస్తాయి.

గాజా, ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ లలో వికలాంగులు ఎదుర్కొనే అణచివేత మామూలుగా కంటే అనేక రెట్లు ఎక్కువగా వుంది. వారి వైకల్యం కారణంగా ప్రదర్శించే వివక్షతో పాటూ వికలాంగులకు సంబంధించిన మానవ హక్కుల అంతర్జాతీయ చట్టాలను నీరుగారుస్తూ సాయుధ బలగాలు వికలాంగులను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అందులో వున్నాయి. పదహారేళ్ళుగా గాజాను దిగ్బంధించడం వల్ల ఆ ప్రజలపై మాటల్లో చెప్పలేని రీతిలో కష్టాలు కుప్పలుగా పేరుకుపోయాయి. ముఖ్యంగా వికలాంగ జనాభాపై ఈ ప్రభావం వర్ణనాతీతం. తాజాగా వికలాంగులను లక్ష్యంగా చేసుకుని ప్రాణాలు హరిస్తుండడంతో సాధారణ ప్రజానీకంలో భయాందోళనలు నెలకొన్నాయి.

పైగా అందుబాటులో లేని మౌలిక వసతులు, సహాయకులు, సహాయ పరికరాలు కొరవడడం, ముఖ్యావసరాల సేవలకు అంతరాయం, నిరంతర రిపేర్లు, మరమ్మతులు వల్ల వికలాంగులు తీవ్రంగా ఇబ్బందుల పాలవుతున్నారు. వారి జీవితం భయానకంగా తయారైంది. సురక్షిత ప్రదేశాలను (షెల్టర్ హోమ్‌లు, రెస్క్యూ, రిలీఫ్ శిబిరాలు) వెతుక్కోవడంలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. సాధారణంగానే ఇవి అందుబాటులో వుండవు. పైగా వికలాంగుల అవసరాలకు అనుగుణంగా వుండవు. దాంతో దృశ్య, వినికిడి, మేధోపరమైన వైకల్యాలు వున్నవారికి ముందస్తు హెచ్చరికల వ్యవస్థలతో పాటుగా కీలకమైన సమాచారాన్ని అందించడంలో అదనపు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. నిరంతర దాడుల వంటి పలు కారణాల వల్ల మానసిక వికాలాంగులవుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్న వార్తలు వస్తున్నాయి. నిరంతర బాంబు దాడులతో, వ్యక్తిగత నష్టాలతో పిల్లలు భయంతో వణికిపోతున్న వీడియోలు చూస్తుంటే మనసు ముక్కలవక మానదు.

వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తిస్తూ, వారి భద్రతకు, సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఈ ఏడాది నవంబరు 8న ఒక ముసాయిదా తీర్మానాన్ని ఆమోదించింది. సాయుధ ఘర్షణల సందర్భాల్లో వికలాంగులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2475కు, అలాగే సిపిఆర్‌డితో సహా అంతర్జాతీయ మానవతా చట్టం, మానవ హక్కుల చట్టం కింద వున్న నిబంధనలన్నింటినీ గౌరవించి, వాటికి కట్టుబడి వుండడం అనివార్యం.

"అంతర్జాతీయ మానవతా చట్టం, అంతర్జాతీయ మానవ హక్కుల చట్టంతో సహా అంతర్జాతీయ చట్టాల ప్రకారం వారి బాధ్యతలకు అనుగుణంగా ప్రభుత్వాలు సాయుధ ఘర్షణలు, మానవతాపరమైన అత్యవసర పరిస్థితులు, ప్రకృతి విపత్తులు వంటి ముప్పులు తలెత్తినపుడు వికలాంగుల రక్షణకు, భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి." అని సిపిఆర్‌డి లోని 11వ అధికరణ పేర్కొంటోంది. "పునరావాసం, మానసిక తోడ్పాటుతో సహా సాయుధ ఘర్షణల కారణంగా ప్రభావితులైన వికలాంగులకు వారికి గల ప్రత్యేక అవసరాలను తీర్చేలా, ముఖ్యంగా వికలాంగులైన మహిళలు, చిన్నారుల అవసరాలు తీరేలా సుస్థిరమైన రీతిలో, సకాలంలో, సముచిత రీతిలో సాయం అందించాల"ని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2475 పేర్కొంటోంది.

స్వతంత్ర, స్వేచ్ఛా మాతృభూమి కోసం పాలస్తీనియన్లు చేస్తున్న డిమాండ్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ నగరాలు, పట్టణాల్లో వికలాంగులతోసహా వేలు, లక్షల సంఖ్యలో ప్రజలు మద్దతునిస్తుంటే...పలు ప్రభావవంతమైన ప్రభుత్వాలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పాలస్తీనియన్ల ఊచకోతకు మద్దతునివ్వడం హృదయాన్ని కలిచివేస్తోంది. ఐక్యరాజ్యసమితి వంటి సంస్థల నిస్సహాయత, వైఫల్యం బహిర్గతమయ్యాయి. మానవ హక్కుల ఒప్పందాలు, వికలాంగుల హక్కుల ఒప్పందాలన్నీ పూర్తిగా నీరుగార్చబడుతున్నాయి.

ఈ నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు కట్టుబడి వుండాలి. ఘర్షణల్లో చిక్కుకున్న, ఘర్షణల కారణంగా వికలాంగులైన వారికి అవసరమైన మద్దతు, సాయాన్ని అందించాలి. పాలస్తీనా ప్రజలపై, వారి ఆస్తులపై దాడులను ఇజ్రాయిల్ తక్షణమే ఆపాలి. ఆక్రమిత భూభాగాల నుండి వైదొలగడంతో పాటు 1967కు ముందు సరిహద్దులను గౌరవించాలి. రెండు దేశాల ఏర్పాటు దిశగా మార్గాన్ని వేయాలి. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నాడు, స్వేచ్ఛ కోసం, మాతృభూమిపై తమ హక్కు కోసం పాలస్తీనా ప్రజలు సాగించే న్యాయమైన పోరాటానికి ఎన్‌పిఆర్‌డి (వికలాంగుల హక్కుల జాతీయ వేదిక) మద్దతునిస్తోంది. వికలాంగుల హక్కులు ఈ పోరాటంలో విడదీయలేని భాగమని భావిస్తోంది.

(వ్యాసకర్త ఎన్‌పిఆర్‌డి జాతీయ ప్రధాన కార్యదర్శి)

రైతు నేతలపై చర్యల వెనుక కుట్ర

- లిఖిత పూర్వక వాగ్దానాల ఉల్లంఘనే
- 11న అన్ని జిల్లా కలెక్టర్లకు వినతులు
- రాష్ట్రపతి, కేంద్ర హోంశాఖ కార్యదర్శికి లేఖలు
- విలేకరుల సమావేశంలో ఎస్‌కెఎం నేతలు

అభివాదం చేస్తున్న ఎస్‌కెఎం నేతలు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

రైతు నేతలపై ఢిల్లీ పోలీసులు, ఎన్ఐఎ దాడుల వెనుక కుట్ర ఉందని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) సమన్వయ కమిటీ నేతలు విమర్శించారు. శనివారం నాడిక్కడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌కెఎం నేతలు దర్శన్‌పాల్, రాకేష్ తికాయత్, పి కృష్ణప్రసాద్, ప్రేమ్ సింగ్, సత్యవాన్, కుల్దీప్ పునియా మాట్లాడారు. '2020-21 చారిత్రాత్మక రైతు ఉద్యమం సందర్భంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకుంటామని కేంద్రప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చింది. నవంబర్ 28న ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎస్‌కెఎం కౌన్సిల్ సభ్యుడు, రైతు నాయకుడు యుధ్వీర్ సింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రైతు సంఘాల నిరసనతో విడుదల చేశారు. హర్యానా రైతు నాయకుడు వీరేంద్ర సింగ్ హుడాకు నవంబర్ 22న ఢిల్లీ సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని నోటీసు అందింది. గతేడాది డిసెంబర్ 7న బికెయు నేత అర్జున్ బల్యాన్ నేపాల్ వెళ్లకుండా ఢిల్లీ విమానాశ్రయంలో పోలీసులు అడ్డుకున్నారు. పంజాబ్‌కు చెందిన ఎస్‌కెఎం నాయకులు సత్నామ్ సింగ్ బెహ్రూ, హరీందర్ సింగ్ లోకోవాల్ ఢిల్లీ రైతుల పోరాటానికి సంబంధించి ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో విచారణను ఎదుర్కొంటున్నారు. కేంద్రప్రభుత్వం, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని కేసులను తక్షణమే ఉపసంహరించుకోవడానికి పూర్తిగా అంగీకరించాయని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ సంతకం చేసి 2021 డిసెంబర్ 9న ఇచ్చిన లిఖిత పూర్వక లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. రైతుల పోరాటానికి సంబంధించి ఇంకా, కేంద్ర ప్రభుత్వం, దాని ఏజెన్సీలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలన విభాగాలు అన్ని కేసులను ఉపసంహరించుకోవడానికి కూడా అంగీకరించాయి. రైతుల పోరాటంపై కేసులను ఉపసంహరించుకోవాలని అన్ని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను కూడా అభ్యర్థించినట్టు లేఖలో పేర్కొన్నారు. రైతు చారిత్రాత్మక పోరాటం సందర్భంగా రైతులపై దాఖలు చేసిన 86 కేసులను ఉపసంహరించుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ రాజ్యసభలో సమాధానమిచ్చారు. అందుకు భిన్నంగా రైతు నేతలపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) లుకౌట్ నోటీసు జారీ చేసింది. ఈ విషయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన వైఖరిని స్పష్టం చేయాలి. రైతు నాయకులకు జరిగిన అవమానం, అసౌకర్యానికి కేంద్ర హోంమంత్రి క్షమాపణ చెప్పాలి. ఈ చట్టవిరుద్ధమైన, ప్రతీకార చర్యకు పాల్పడిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

రైతు ఉద్యమాన్ని అణచివేయడానికి మోడీ ప్రభుత్వ చట్టవిరుద్ధమైన వ్యూహాలను ప్రతిఘటించేందుకు ఎస్‌కెఎం కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రకటించిందన్నారు. ఎస్‌కెఎం నేతలపై కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ ఈ నెల 11న జిల్లా కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతి, హోంశాఖ కార్యదర్శికి వినతిపత్రం పంపనున్నామని తెలిపారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరామని, కేంద్రప్రభుత్వానికి దిశానిర్దేశం చేయడానికి మెమోరాండంను సమర్పిస్తామని చెప్పారు. ఎస్‌కెఎంకు చేసిన రాతపూర్వక వాగ్దానాలను కేంద్రప్రభుత్వం ఉల్లంఘించకూడదని, ప్రతీకార చర్యకు దూరంగా ఉండాలని అన్నారు. ఎస్‌కెఎం నాయకులపై జారీ చేసిన లుకౌట్ నోటీసులు, పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఎస్‌కెఎం హోం సెక్రటరీకి మెమోరాండం సమర్పిస్తుందని తెలిపారు. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఢిల్లీలో రైతుల పోరాటం జరిగిందని గుర్తు చేశారు. రైతు నేతలను క్రిమినల్ కేసుల్లో ఇరికించే ప్రస్తుత విధానం మోడీ ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని ఉల్లంఘించడమేనని విమర్శించారు. అటువంటి చర్యలను ఎస్‌కెఎం గట్టిగా తిప్పికొడుతుందని, కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని ఉల్లంఘించడానికి ఎన్ఐఎ, ఇతర దర్యాప్తు సంస్థలను ఎందుకు ఉపయోగిస్తున్నారో హోం మంత్రి అమిత్ షా వివరించాలని డిమాండ్ చేశారు. రైతుల ఉద్యమంపై ప్రతీకారం తీర్చుకునే ఏ చర్యనైనా దేశం అంతటా భారీ పోరాటాలతో ఎదుర్కొంటామని ఎస్‌కెఎం నేతలు హెచ్చరించారు.

పర్వతాలు ఘోషిస్తున్నాయ్

- కాప్-28 సదస్సులో ఐరాస చీఫ్



దుబాయ్ : హిమాలయ పర్వతాలు ప్రమాదకర స్థాయిలో కరిగిపోతుండటంపై కాప్-28 ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు. "పర్వతాలు సహాయం కోసం ఘోషిస్తున్నాయి, కాప్-28 ప్రతిస్పందించాలి." అని ఆయన పేర్కొన్నారు. నేపాల్ ప్రధాన మంత్రి ప్రచండ, ఇతర దేశాధినేతలు, ప్రతినిధులతో శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేవలం 30 సంవత్సరాలలో నేపాల్ మంచులో మూడింట ఒక వంతు కనుమరుగైందని అన్నారు. గ్రీన్‌హౌస్ వాయువు ప్రభావం వల్ల భూ తాపం పెరుగుతుందని తెలిపారు. ఈ ధోరణిలో మార్పు రాకపోతే విపత్తు తప్పదని, హిమాలయాలు పూర్తిగా అదృశ్యం కావచ్చని ఆయన హెచ్చరించారు. హిమాలయాలలో పుట్టిన సింధు, గంగా, బ్రహ్మపుత్ర వంటి 10 ప్రధాన నదులపై దాదాపు 24 కోట్ల మంది ప్రజలు ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఈ నదుల దిగువన నివసిస్తున్న ఎనిమిది దేశాలకు చెందిన మరో వంద కోట్ల మంది ప్రజలు ఆధారపడి ఉన్నారని తెలిపారు.

భారత్‌లో కొత్తగా 88 కరోనా కేసులు..

న్యూఢిల్లీ: భారత్‌తో కొత్తగా 88 కరోనా కేసులు వెలుగుచూసినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. సుమారు 400 మంది ఈ వైరస్‌కు చికిత్స పొందుతున్నట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్య శాఖ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. గతంలో ఈ మహమ్మారి కారణంగా 5,33,300మంది ప్రాణాలు కోల్పోగా, కరోనా సోకిన వారి సంఖ్య 4,50,02,103గా ఉన్నట్టు పేర్కొంది.

ఆదిత్య-ఎల్ 1లో రికార్డయిన సౌరగాలులు..

- ఫొటో షేర్ చేసిన ఇస్రో

బెంగళూరు : సూర్యుడిపై అధ్యయనంలో కీలక ఘట్టం చోటుచేసుకున్నది. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు రోదసిలోకి దూసుకెళ్లిన 'ఆదిత్య-ఎల్ 1 తన ప్రయాణంలో మరో మైలురాయిని అందుకుంది. ఈ ఉపగ్రహంలోని ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ తన ఆపరేషన్స్‌ను ప్రారంభించిందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో వెల్లడించింది. ఈ పేలోడ్‌లోని రెండు పరికరాలు పరిశోధనలను విజయవంతంగా కొనసాగిస్తున్నాయని, ఇవి సౌర గాలులను అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది.

తెలంగాణలో కాంగ్రెస్ అప్రమత్తం

- మా అభ్యర్థులను ట్రాప్ చేసేందుకు కెసిఆర్ యత్నం : డికె
- తెలంగాణ ఎన్నికల అధికారికి కాంగ్రెస్ వినతి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాలు ఆదివారం రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. కౌంటింగ్‌కు ముందు అభ్యర్థులు ఎవరూ చేజారకుండా ఉండేందుకు, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండేందుకు అధిష్టానం చర్యలకు ఉపక్రమించింది. పార్టీ అధిష్టానం సూచన మేరకు కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్, ఎఐసిసి నేతలు చిదంబరం, సుశీల్‌కుమార్ షిండే, సూర్జేవాలా శనివారం హైదరాబాద్ చేరుకున్నారు. హోటల్ తాజ్ కృష్ణ నుంచి రాష్ట్ర నాయకత్వానికి వారు దిశా నిర్దేశం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పరిశీలకులను ఎఐసిసి నియమించింది. టిపిసిసి నేతలు, ఎఐసిసి నాయకులతో శనివారం రాత్రి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరికివారు కౌంటింగ్ కేంద్రాల నుంచి బయటకు రావొద్దని సూచించారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఎఐసిసి పరిశీలకులు ఉంటారని, ఏమైనా ఇబ్బందులు ఉంటే వారు రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థులను ట్రాప్ చేసేందుకు సిఎం కెసిఆర్ ప్రయత్నిస్తున్నారని డికె శివకుమార్ ఆరోపించారు.

తెలంగాణ ఎన్నికల అధికారిని కలిసిన కాంగ్రెస్ ప్రతినిధి బృందం

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌ను శనివారం కాంగ్రెస్ ప్రతినిధి బృందం కలిసింది. కాంగ్రెస్ కౌంటింగ్ ఏజెంట్లకు తమ అభ్యర్థుల ధ్రువపత్రాలు ఇవ్వాలని వారు కోరారు. కొత్త ప్రభుత్వం వచ్చే వరకూ ప్రస్తుత ప్రభుత్వం జరిపే లావాదేవీలపై దృష్టి సారించాలని సిఇఒకు విజ్ఞప్తి చేశారు.

మధ్యప్రదేశ్‌లో మరో పోలింగ్ అధికారిపై వేటు

భోపాల్ : బ్యాలట్‌ను తారుమారు చేసిన ఆరోపణలపై మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ రిటర్నింగ్ అధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ గోపాల్ సోనీపై సస్పెన్షన్ వేటు వేశారు. పోస్టల్ బ్యాలట్ నోడల్ అధికారిగా వ్యవహరించిన తహసిల్దార్ భావేదీని ఇటీవల ప్రధాన ఎన్నికల అధికారి అనుపమ్ రాజన్ సస్పెండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పుడు సోనీపై కూడా వేటు పడింది. కాంగ్రెస్ ప్రతినిధి బృందం చేసిన ఫిర్యాదు మేరకు జబల్పూర్ డివిజన్ కమిషనర్ విచారణ జరపగా అవకతవకలు బయటపడ్డాయి.

నిరుద్యోగం, ధరల పెరుగుదల గురించి లేవనెత్తుతాం : ఎలమరం కరీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో నిరుద్యోగం, ధరల పెరుగుదల, మణిపూర్ వివాదం, బిజెపియేతర రాష్ట్రాల పట్ల ఆర్థిక వివక్ష వంటి అంశాలపై సవివరమైన చర్చ కోసం గట్టిగా పట్టుపడతామని సిపిఎం పార్లమెంటరీ పార్టీ నేత ఎలమరం కరీం చెప్పారు. అఖిల పక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమం న్యాయకోడ్‌ల పేర్ల మార్పు వంటివాటిపై చర్చ జరగాలని కోరామని, అయితే, ప్రభుత్వం దీనిపై స్పందించలేదని అన్నారు.. సిపిఐ ఎంపి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, అదానీ కుంభకోణం, మణిపూర్‌లోహింస సహా సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించలేకపోతోందని విమర్శించారు.

ప్రభుత్వ కార్యక్రమాలకు వైసిపి మద్దతు: వి.విజయసాయి రెడ్డి

శీతాకాల సమావేశాలలో ప్రభుత్వ వ్యవహారాలను పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ మద్దతునిస్తుందని వైసిపి పార్లమెంటరీ నేత వి.విజయసాయి రెడ్డి తెలిపారు. పొగ మంచు కారణంగా విమానాల దారి మళ్లించడంతో అయన అఖిలపక్ష సమావేశానికి హాజరు కాలేకపోయారు.

విభజన చట్టంలోని అంశాలు పూర్తి చేయాలి : కనకమేడల రవీంద్ర కుమార్

టిడిపి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, విభజన చట్టంలోని అంశాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశానన్నారు. పోలవరంపై కేంద్రం దృష్టిసారించాలని, రాజధాని లేకుండా చేసిన దౌర్భాగ్యం రాష్ట్రంలో నెలకొందని అన్నారు.

ఇడి కార్యాలయంపై ఎసిబి దాడి

- తమిళనాడులోని మధురై కార్యాలయంలో సోదాలు

చెన్నై : తమిళనాడులో ఏసీబీ.. ఇడి కార్యాలయంపై దాడులు చేసింది. లంచం కేసులో ఇడి అధికారి ఇటీవల అరెస్టయిన విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం తమిళనాడు అవినీతి నిరోధక పోలీసులు ఇడి కార్యాలయంపై దాడి చేశారు. తమిళనాడు డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ అధికారులు శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మధురై కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఇడి సీనియర్ అధికారి అంకిత్ తివారీని అరెస్టు చేసిన తర్వాత ఈ ఆపరేషన్ జరిగింది. ఒక వ్యక్తి నుంచి రూ.20 లక్షలు లంచం తీసుకున్నారనే ఆరోపణలపై సదరు ఇడి అధికారిని ఏసీబీ శుక్రవారం దిండిగల్ జిల్లాలో అదుపులోకి తీసుకున్నది. ఈ కేసులో ఫిర్యాదుదారుడు ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ సురేశ్ బాబు. 2018లో ఈయనపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. ఈ కేసులో రూ.3 కోట్లు లంచం ఇవ్వకుంటే అరెస్ట్ చేస్తామని బాబును తివారీ బెదిరించినట్టు సమాచారం. తర్వాత ఆ మొత్తాన్ని రూ.51 లక్షలకు తగ్గించేందుకు బాబు.. తివారీతో బేరం కుదుర్చుకున్నట్టు తెలిసింది. నవంబర్ 1న తివారీకి బాబు రూ.20 లక్షలకు పైగా నగదు చెల్లించినట్టు సమాచారం. కేంద్ర ఏజెన్సీ అధికారి మిగిలిన చెల్లింపును డిమాండ్ చేయడంతో డాక్టర్ తమిళనాడు పోలీసులను ఆశ్రయించారు.

IN THE COURT OF THE MACT CUM HON'BLE XXIV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O. P. No.1062of 2022

BETWEEN:
T. Naga Lakshmi. **...Petitioner.**
AND
T. Sanjeeva Reddy and others. **...Respondents.**

To
Tallapureddy Sanjeeva Reddy So Narayana Reddy, aged Major, Occ: Owner of Tata ACE bearing No. AP-16-TH-1938, R/o. H.No. 76-17-852, Park Road, Bhavanipuram, Vijayawada Urban, Vijayawada, Andhra Pradesh - 520 012. **...Respondents No.1.**

Take notice that the above said O.P. is filed against you and other respondents claiming the compensation under MV. Act. in connection with the injuries sustained by the petitioner in a road accident which was occurred on 22-04-2022 at about 11-30 hours at near GBC road, Mulukuduru Village, Ponnur Mandal, in the limits of PS. Ponnur Rural, Guntur District and the same is posted to 07-12-2023 at 10-30 AM for your appearance before the above said court. Hence your are hereby directed to appear before the above said court at 10-30 AM on the above said date either in person or through an advocate dully authorized failing which the matter will be decided in your absence.

BY ORDER OF THE COURT
K. SRINIVAS REDDY-9848975038
D. RAJU
Advocates
Flat No. 104, Jamuna Towers, Nalgonda X Roads, Malakpet, Hyderabad.
Counsel for the petitioner.

బహిరంగ ప్రకటన
బ్రాంచి ఆఫీసు బదిలీ

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ రిజిష్టర్డు కార్యాలయము, ముంబయి - పూణే రోడ్డు, అకుర్డీ పూణె - 411035 మరియు కార్పొరేటు కార్యాలయము 4వ అంతస్తులో ఉన్నది. బజాజ్ ఫిన్ సెర్వ్ కార్పొరేటు ఆఫీసు, పూణె - అహ్మద్ నగర్ రోడ్లు, విమాన్ నగర్, పూణే, మహారాష్ట్ర 411 014, ఫోన్.020.30405060. వారు ఇందుమూలముగా తమ ఖాతాదారులకు మరియు సంబంధించిన వారికి తెలియజేయునది ఏమనగా తమ కార్యాలయం **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, 7-402, గౌతమ బుద్ధ రోడ్డు, వెంకటేశ్వర థియేటర్ దగ్గర, కరూర్ వైశ్యా బ్యాంక్ పైన, మంగళగిరి-522503. తేది.14.03.2024** నుండి మూసివేసి సదరు కార్యాలయంలో జరిగే అన్ని పనులను-కార్యాలయం నూతన చిరునామా **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, # 8-711, పంజాబ్ నేషనల్ బ్యాంక్ పైన, కూరగాయల మార్కెట్ దగ్గర, హుస్సేన్ కట్ట, మంగళగిరి-522503** నుండి జరిపించెదరు. ఖాతాదారులందరూ మరియు సంబంధించినవారు మార్పు గమనించి మా నూతన కార్యాలయం **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, # 8-711, పంజాబ్ నేషనల్ బ్యాంక్ పైన, కూరగాయల మార్కెట్ దగ్గర, హుస్సేన్ కట్ట, మంగళగిరి-522503** వద్ద పైన తెలిపిన తేది నుండి సంప్రదించవలెను.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
4 వ అంతస్తు, బజాజ్ ఫిన్ సెర్వ్ కార్పొరేట్ ఆఫీస్, పూణె - అహ్మద్ నగర్ రోడ్, విమాన్ నగర్, పూణె, మహారాష్ట్ర 411 014, ఫోన్ : 020-71505050
ప్రదేశం : మంగళగిరి   తేది : 02.12.2023

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్
Karur Vysya Bank — Smart way to bank
బ్రాంచి చిరునామా: 12/254, కైకాల వారి వీధి, నెహ్రూ చౌక్ సెంటర్, గుడివాడ - 521301. ఫోన్ నెం: 08674-244518, మొబైల్ నెం: 99599 88590

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.19/12/2023 అనగా మంగళవారం మధ్యాహ్నం 3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. **షరతులు నిబంధనలు : 1)** వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. **2)** హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. **3)** నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. **4)** ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **5)** అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. **6)** ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. **7)** అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. **8)** జి.ఎస్.టి. వర్తించబడును., **9)** ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

క్ర. సం	ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా॥లలో
1	141895300019255	టి. సత్యనారాయణ, తండ్రి : సుబ్బారావు, 8/147, శ్రీరాంపురం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301.	18	140.50 గ్రా॥
2	141891700020357O		8	125.00 గ్రా॥

తేది: 03.12.2023, ప్రదేశం: గుడివాడ   సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

మోడీ, మెలోనీ సెల్ఫీ

న్యూఢిల్లీ : దుబాయ్‌లో కాప్ 28 సదస్సుకు హాజరైన ప్రధాని నరేంద్రమోడీతో ఇటలీ ప్రధాని మెలోనీ సెల్ఫీ తీసుకున్నారు. ఆ ఫొటోను మెలోనీ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ... ఇద్దరి ఇంటి పేర్లతో 'మెలోడీ' అనే హ్యాష్ ట్యాగ్‌తోపాటు కాప్ 28లో స్నేహితులు అని పేర్కొన్నారు. దాన్ని ప్రధాని మోడీ రీట్వీట్ చేస్తూ... మంచి మిత్రులను కలవడం ఎప్పుడూ ఆనందదాయకమని పేర్కొన్నారు.

యుటిఎఫ్ సీనియర్ నాయకులు దత్తు కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా, కోశాధికారిగా, అకడమిక్ సెల్ చైర్మన్‌గా వివిధ హోదాల్లో పనిచేశారు. గుంటూరు జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారు. మొదటితరం నాయకులైన ఎ.వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి, మైనేనితోపాటు నాగటి నారాయణ, కొండవీటి జోజయ్యతో కలిసి పనిచేశారు. గుంటూరు జిల్లా అమరావతిలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం తెలంగాణ యుటిఎఫ్ కార్యాలయంలో పూర్తికాలం సేవలందించారు. ఈ ఏడాది జనవరి 13,14 తేదీల్లో రంగారెడ్డి జిల్లా సాగర్ రోడ్ మన్నెగూడలో ఉన్న బిఎంఆర్ సార్థా కన్వెన్షన్‌లో నిర్వహించిన తెలంగాణ యుటిఎఫ్ రాష్ట్ర ఐదో మహాసభల్లోనూ పాల్గొన్నారు.

వివిఎస్‌ఆర్ సంతాపం

దత్తు మరణం పట్ల సిపిఎం ఏపి రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉపాధ్యాయ ఉద్యమంలో దత్తు కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

దత్తు మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు అని తెలంగాణ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ ప్రధాన సంపాదకులు పి మాణిక్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. సిపిఎం తెలంగాణ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య, చుక్కా రాములు ప్రభృతులు కూడా దత్తు మృతికి సంతాపం తెలిపారు.

ప్రజా సమస్యలపై సవివరమైన చర్చ

(మొదటి పేజీ తరువాయి)

నుంచి మహువా మజీ, ఎస్పి నుంచి ఎస్‌టి హసన్, బిఎస్పీ ఎంపి గిరీష్ చంద్ర, జెడియు నేత దిలేశ్వర్ కామత్, ఎన్సీపీ ఎంపి ఫౌజియా ఖాన్, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి ఎన్ డి గుప్తా, సిపిఎం ఎంపి ఎలమరం కరీం, సంతోష్ కుమార్ (సిపిఐ), అగాథా సంగ్మా (ఎన్పిపి), ఎన్ కె ప్రేమచంద్రన్ (ఆర్ఎస్పి), నామా నాగేశ్వరరావు (బిఆర్ఎస్), కనకమేడల రవీంద్ర కుమార్ (టిడిపి) తదితరులు హాజరయ్యారు.

సభ ముందుకు 21 బిల్లులు

ఈ పార్లమెంట్ సమావేశాల్లో మొత్తం 21 బిల్లులు సభ ముందుకు రానున్నాయి. అందులో 19 సాధారణ బిల్లులు కాగా, రెండు ఆర్థిక బిల్లులు ఉన్నాయి. భారతీయ న్యాయ సంహిత బిల్లు 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహితా బిల్లు 2023, భారతీయ సాక్ష్యా బిల్లు 2023 బిల్లు, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, మహిళా రిజర్వేషన్ చట్టంలోని నిబంధనలను జమ్మూ కాశ్మీర్, పుదుచ్చేరికి విస్తరించడానికి రెండు, సెంట్రల్ యూనివర్శిటీ సవరణ బిల్లు, పోస్టాఫీసు సవరణ బిల్లు, రాజ్యసభలో ఆమోదం పొందిన అడ్వకేట్స్ (సవరణ) బిల్లు, ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పిరియాడికల్స్ బిల్లులను జాబితా చేసింది. జమ్మూకాశ్మీర్ కు సంబంధించిన నాలుగు బిల్లులను ఉభయ సభల ముందుకు తీసుకురానుంది. ఇందులో జమ్మూ కాశ్మీర్ రిజర్వేషన్(సవరణ) బిల్లు, జమ్మూ కాశ్మీర్ రీఆర్గనైజేషన్ (సవరణ) బిల్లు, జమ్మూకాశ్మీర్ ఎస్సీ, ఎస్టీ ఆర్డర్ సవరణ బిల్లులు ఉన్నాయి. ప్రొవిజినల్ కలెక్షన్ ఆఫ్ టాక్సెస్, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ లా (స్పెషల్ ప్రొవిజన్స్) రెండో సవరణ బిల్లు వంటివి ఉన్నాయి. అలాగే 2023-24 కి సంబంధించిన డిమాండ్స్ గ్రాంట్స్, 2020-21 డిమాండ్స్ ఫర్ ఎక్సెస్ గ్రాంట్స్ వంటి ఫైనాన్షియల్ బిజినెస్ పై చర్చ చేపట్టనున్నారు.

Paper Publication (Substituted Service)
FORM NO.14
[See Regulation 33 (2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam - 530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No.348 of 2023 in OA No.350 of 2020
Union Bank of India (e-Andhra Bank), Main Branch, Eluru Road, Gudiwada, Krishna District
Versus
Mr. Kodali Nageswara Rao

To
(CDR 1) Mr.Kodali Nageswara Rao, S/o.Arjuna Rao, D.No.10/158-D, 4, 2nd Lane, Rajendra Nagar, 10th Ward, Gudivada, Krishna Dist

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in OA/350/2020 an amount of **Rs.1,27,28,993.80 Ps. (Rupees One Crore Twenty Seven Lakhs Twenty Eight Thousand Nine Hundred and Ninety Three and Paisa Eighty Only)** along with pendentellite and future interest @ 10.20 % p.a. with compounded quarterly rests **w.e.f.11/03/2020** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **16/01/2024 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay : -
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 28/11/2023
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

Paper Publication (Substituted Service)
FORM NO.14
[See Regulation 33 (2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam - 530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No.360 of 2020 in OA No.560 of 2019
Bank of Baroda, Guntur Branch, Venkateswara Complex, Patnam Bazaar, Guntur
Versus
M/s Lakshmi Narayana Cotton Traders & Another

To
(CD 1) M/s.Lakshmi Narayana Cotton Traders, Rep by its Prop.Sri Boyapati Srinu, S/o.Basavaiah, D.No.411, C/o.Hanuman Cotton Ginning Mill, Mahalakshmipuram, Etukuru Road, Guntur, **Also at.**D.No.242, 10th Line, Workers Colony, Etukuru Road, Guntur.
(CD 2) Sri Gogada Subba Rao, S/o.Narayana, Flat No.204, Jasmine South Block, Brundavan Enclave, Etukuru Road, Guntur.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in OA/560/2019 an amount of **Rs.54,16,892/- (Rupees Fifty Four Lakhs Sixteen Thousand Eight Hundred and Ninety Two Only)** along with pendentellite and future interest @ 12.70 % per annum with monthly rests from **01/06/2019** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **08/01/2024 at 10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay : -
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 20/11/2023
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

Paper Publication (Substituted Service)
FORM NO.14
[See Regulation 33 (2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam - 530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No.364 of 2023 in OA No.930 of 2021
Union Bank of India, Main Branch, Gudiwada Krishna Dist
Versus
Smt.Puppala Geetha & Other

To
(CDR 1) Smt.Puppala Geetha, W/o.Sri N V V Prasad D.No.16/202, Satyanarayanapuram, SRMT Road, Gudivada, Krishna District, A.P-521301
(CDR 2) Sri Nanduri Veea Venkata Prasad, S/o.Sri Swamulu, D.No.16/202, Satyanarayanapuram, SRMT Road, Gudivada, Krishna District, A.P-521301

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in OA/930/2021 an amount of **Rs.80,23,473.61 Ps. (Rupees Eighty Lakhs Twenty Three Thousand Four Hundred Seventy Three and Sixty One Paisa Only)** along with pendentellite and future interest @ 8.40 % p.a. debt under loan account with monthly rests from **01/07/2021** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **16/01/2024 at 10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay : -
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 28/11/2023
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

స్నేహితులు



సాపూర్ అనే గ్రామంలో ఒక అందమైన బడి ఉంది. ఆ బడిలో సత్య, గోపాల్, రిత్విక్, హర్ష అనే నలుగురు స్నేహితులు ఉన్నారు. సత్యకి ఆటలంటే చాలా ఇష్టం. ఫుట్‌బాల్ అంటే ఇంకా ఇష్టం. ఒకరోజు, గోపాల్‌తో కలిసి ఆడాడు. ఆటలో గోపాల్ గెలవలేకపోయాడు. పైగా సత్య గెలవడం తట్టుకోలేకపోయాడు. ఇదివరకులా సత్యతో స్నేహంగా ఉండడం లేదు. గోపాల్ తనను దూరం పెడుతున్నాడని తెలిసి సత్య చాలా బాధపడ్డాడు. ఈ విషయం రిత్విక్, హర్షతో చెప్పాడు.

గోపాల్‌లో ఎలాగైనా మార్పు తేవాలని మిత్రులిద్దరూ అనుకున్నారు. ఒకసారి గోపాల్, రుత్విక్‌కి ఒక స్కేల్ ఇచ్చాడు. ఎన్నిరోజులైనా తిరిగి ఇవ్వలేదు. అప్పుడు హర్ష వచ్చి, 'గోపాల్, నువ్వు రిత్విక్‌కి స్కేల్ ఇచ్చావ్ కదా దాన్ని సత్యకు ఇచ్చాడట. సత్య ఏమో నీ స్కేల్ విరగ్గొట్టేసాడు' అని చెప్పాడు. గోపాల్ అది నిజమా కాదా అని ఆలోచించకుండా సత్యని తిట్టాడు. స్కేలు ఖరీదు ఇవ్వమని నిలదీసాడు. గోపాల్‌తో వైరం ఎందుకని, సత్య డబ్బులు, ఓ కొత్త స్కేల్ ఇచ్చాడు. 'గోపాల్ నువ్వు ఈమధ్య నాతో సరిగ్గా మాట్లాడడం లేదు. ఇప్పుడేమో స్కేలు తీసుకున్నానని అంటున్నావు. అసలా స్కేల్ విషయమే నాకు తెలియదు. కానీ నువ్వంటే నాకు చాలా ఇష్టం. అందుకే నువ్వు అడిగావని కొత్త స్కేలు ఇచ్చాను' అని చెప్పాడు. అప్పుడే అక్కడికి హర్ష, రిత్విక్ వచ్చి, 'చూశావా గోపాల్, సత్యకి నీమీద ఎంత ప్రేమో.. తనకు సంబంధం లేని విషయమైనా, నువ్వు బాధపడకూడదని అవన్నీ ఇచ్చాడు. స్నేహితులంటే ఇలాగే ఉండాలి. గెలిచినా, ఓడినా అండగా ఉండాలి. అది నీకు తెలియజేయాలనే మేము ఈ నాటకం ఆడాం. సత్యకు కూడా ఈ విషయం తెలియదు. ఈ రకంగానైనా మీ ఇద్దరు మాట్లాడుకుంటారని, మీ మధ్య ఏర్పడ్డ పొరపొచ్చాలు పోతాయని ఇలా చేశాం' అని చెప్పారు. గోపాల్ జరిగిందంతా తెలుసుకుని, సత్యకి సారీ చెప్పాడు. అలా స్నేహితులంతా మళ్లీ ఒక్కటైపోయారు.

- లక్ష్మి సత్య చంద్రహాస్ కప్పగంతు,
4వ తరగతి,
చిట్టూరి హై స్కూలు, విజయవాడ,
91107 43113.

నేను గీసిన బొమ్మ

ప్రేమ్ సింగ్ ,
8వ తరగతి,
జడ్పీ హెచ్ యస్, హవేలి
ఘణపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వాళ్లు విద్యార్థి సమస్యలపై పోరాడుతూ, విద్యార్థులను సమీకరిస్తూ చదువులోనూ గొప్పగా రాణించారు. తమకు ఎన్ని సమస్యలు ఎదురైనా, అవరోధాలు వచ్చినా, కొందరు నిరుత్సాహపరిచినా తమ పోరాట పంథా వీడకుండా 'చదువు, చదువుతూ పోరాడు' నినాదంతో ముందుకు నడిచారు. విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐలో పనిచేస్తూ, ఉద్యమబాటను నడుస్తూ పిహెచ్‌డి పట్టభద్రులుగా నిలిచారు. వారిలో కొంతమంది తమ అనుభవాలను ఇలా పంచుకున్నారు.

పోరాటంలో ముందున్నారు.. చదువుల్లో రాణించారు ..!

నా పేరు సలీమ. మాది గుంటూరు జిల్లా. నాన్న చిన్నతనంలోనే చనిపోయారు. ఒంటరి మహిళగా ఉన్న అమ్మను పార్టీ అక్కున చేర్చుకుంది. ఆమె, నన్ను ఎంతో శక్తిమంతంగా తీర్చిదిద్దింది. 1999లో ఇంటర్మీడియట్ చదివేనాటి నుండి నాకు ఎస్ఎఫ్ఐ పరిచయం. సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేదాన్ని. స్వల్ప కాలంలోనే జిల్లా గర్ల్స్ కన్వీనర్‌గా, 2004 నుండి 2011 వరకు పూర్తి కాలం ఎస్ఎఫ్ఐలో పనిచేశాను. ఆర్థిక ఇబ్బందుల వల్ల డిగ్రీ తరువాత చదువు కొనసాగించలేకపోయాను. మా కుటుంబ పరిస్థితి తెలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్థికంగా సాయం చేశారు. బస్ పాస్, కాలేజీ ఫీజు అన్నీ వారే చూసుకున్నారు. 'చదువుతూ పోరాడు. చదువుకై పోరాడు' అన్న నినాదాన్ని నిజం చేయమని మా లెక్చరర్ కోటేశ్వరరావు గారు ఎంతో మద్దతుగా నిలబడ్డారు. అలా నేను పీజీ చేస్తూ, ఎస్ఎఫ్ఐ సంఘ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తూనే 2008 నాటికి పొలిటికల్ సైన్స్ అంశంలో గోల్డ్ మెడల్ సాధించాను. అంతకు ముందే 2007లో భూపోరాటాల సమయంలో పోలీసులు అరెస్టు చేశారు. మూడు రోజులు జైల్లో ఉన్నాను. 'పోరాటం, అధ్యయనం రెండు కళ్ల వంటివి. పోరాటం వల్లే నేను చదవగలిగాను' అని గట్టిగా చెబుతాను. 2016లో పిహెచ్‌డికి దరఖాస్తు చేశాను. కమ్యూనిస్టు పార్టీలో పనిచేసిన మహిళలు, ముస్లిం మహిళల త్యాగాలు నా అధ్యయనంలో ముందువరుసలో ఉంచాను. ఈ ఏడాది అక్టోబరులో అవార్డు వచ్చింది'

సలీమ ప్రస్తుతం నవ తెలంగాణ పత్రికలో ఫీచర్స్ విభాగంలో పనిచేస్తున్నారు.

ఎస్ఎఫ్ఐలో ఉంటేనే బాగా చదవగలం

నా పేరు ప్రియాంక. మాది శ్రీకాకుళం. మా నాన్నగారు వ్యవసాయ కార్మిక సంఘ సభ్యులు. 9వ తరగతిలోనే ఎస్ఎఫ్ఐలో చేరాను. ఉద్యమాల్లో చురుకుగ్గా పాల్గొంటూనే విద్యలో రాణించాను. బాగా చదివితేనే మమ్మల్ని చూసి ఇంకొంతమంది విద్యార్థులు ఉద్యమంలోకి వస్తారని బలంగా నమ్మేదాన్ని. ఉద్యమంలో ఉండడం వల్ల అధ్యయన సామర్థ్యాలు పెరుగుతాయి. మా అబ్బాయికి కూడా ఎస్ఎఫ్ఐలో చేరమని సలహా ఇస్తాను. ఉద్యమంలో ఉంటూ పీజీ పూర్తి చేసిన నేను ఆంధ్రా యూనివర్శిటీలో ఎస్ఎఫ్ఐ సెక్రటరీగా ఉంటూనే పిహెచ్‌డి పూర్తిచేశాను. యూనివర్శిటీ స్థాయి అన్ని ఉద్యమాల్లో పాల్గొనేదాన్ని. పోలీసులు అరెస్టు కూడా చేశారు. ఒక రోజంతా స్టేషనులో ఉన్నాను. అంతకుముందే స్కాలర్‌షిప్ అంశంలో గవర్నర్‌ను అడ్డగించి నిరసన చేపట్టినప్పుడు మూడు రోజులు జైల్లో పెట్టారు. ఇలా ఒక పక్క చదువు, మరోపక్క ఉద్యమంలో కీలకంగా వ్యవహరించాను. 2014లో పిహెచ్‌డీ అడ్మిషన్ ఇచ్చాను. 2018కి సబ్మిట్ చేశాను. 2020లో అవార్డు వచ్చింది. అప్పటి నుండి ఐద్వాలో పనిచేస్తున్నాను. ఉద్యోగం చేయాలని ఎప్పుడూ అనుకోలేదు. 'ఉద్యోగాలు ఎవరైనా చేస్తారు.. ఉద్యమాలు కొంతమందే చేస్తారు. నువ్వు ఉద్యమం చెయ్యి' అని నాన్న ఎప్పుడూ చెప్పేవారు. ఒకప్పుడు సూటిపోటి మాటలు అన్నవాళ్లే ఇప్పుడు, నా ఉద్యమప్రస్థానం, అధ్యయన సామర్థ్యాలు చూసి అభినందిస్తున్నారు.

ఎస్ఎఫ్ఐ నన్ను చదివించింది

నా పేరు అనురాధ. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం, పెదగార్ల పాడు గ్రామం. మా ఊరికి ఇప్పటికీ బస్ సౌకర్యం లేదు. 'ఆడపిల్లలకు చదువు అవసరం లేదు. పెళ్లి చేసి పంపిస్తే చాలు' అన్న ధోరణి బలంగా ఉన్న ఊరు మాది. అటువంటి చోట నన్ను చదివించారంటే అది నాన్న పార్టీలో ఉండడమే. చిన్నప్పుడు ప్రజాశక్తి పేపరు వేసేదాన్ని. గుంటూరు నుండి గోరంట్ల వరకు మొత్తం 14 కిలోమీటర్లు ప్రయాణించేదాన్ని. నాన్న సిఐటియులో పనిచేసేవారు. 2006లో ఇంటర్‌లో ఉండగా ఎస్ఎఫ్ఐలో చేరాను. ఫీజులు కట్టలేని పరిస్థితి. ఎస్ఎఫ్ఐ నన్ను చదివించింది. సమస్యలపై పోరాడడం, చదువులో ముందుంటున్న మమ్మల్ని చూసి కాలేజీలో చాలామంది విద్యార్థులు మాతో కలిసివచ్చారు. పీజీలో ఉండగా ఎస్ఎఫ్ఐ సెంట్రల్ కమిటీ సభ్యురాలిగా, రాష్ట్ర గాళ్స్ కన్వీనర్‌గా ఉన్నాను. పీజీ తరువాత పిహెచ్‌డీ చేయాలని నిశ్చయించుకున్నాను. 2016లో పిహెచ్‌డీ అడ్మిషన్ తీసుకొని, 2022లో సమర్పించాను. ఈ ఏడాది సెప్టెంబరులో అవార్డు తీసుకున్నాను. ఇప్పుడు మా గ్రామంలో ఆడపిల్లలను చూసే ధోరణిలో కొంచెం మార్పు వచ్చింది. పేద కుటుంబంలో పుట్టి, ఉద్యమాలు చేసి ఉన్నత విద్య చదివిన నన్ను ఉదాహరణగా చూపి వాళ్లింటి ఆడపిల్లలను కాలేజీలకు పంపుతున్నారు.

అనురాధ ప్రస్తుతం సచివాలయ వార్డు సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

పోరాటం, అధ్యయనంలో మహిళలు ముందుండాలి

మాది చిత్తూరు జిల్లా. అమ్మ అంగన్వాడీ జిల్లా సెక్రటరీగా ఉండేవారు. ఎస్ఎఫ్ఐ గురించి తెలుసు. డిగ్రీలో ఉన్నప్పుడు ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్‌గా ఉండేదాన్ని. ఫుల్‌టైమ్ బాధ్యతల్లో ఉండడం నాకు చాలా ఇష్టం. అందుకే ఆ తరువాత చదువంతా దూరవిద్యలో అభ్యసించాను. ఉద్యమాల్లో పనిచేస్తూనే విద్యాభ్యాసం కొనసాగించాను. 2020లో పిహెచ్‌డీ అడ్మిషన్ ఇచ్చి, 2022లో సబ్మిట్ చేశాను. ఈ ఏడాదే అవార్డు ఇచ్చారు. ఒక పక్క ఉద్యమాలు, మరోపక్క అధ్యయనం నాకు ఎంతో సంతృప్తినిచ్చిన అంశాలు. మహిళలు ఉన్నత విద్యావంతులవ్వడమే కాదు, తమ చుట్టూ ఉన్న సమస్యలపై పోరాడడం అలవర్చుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని నేను బలంగా విశ్వసిస్తాను. పోరాటం, అధ్యయనంలో మహిళలు ఎప్పుడూ ముందుండాలి.

సంభాషణ : **జ్యోతిర్మయి**

అధ్యయనం ఎస్ఎఫ్ఐ నేర్పింది

నా పేరు చిన్నారి. మాది వ్యవసాయ కుటుంబం. విశాఖ జిల్లా కె కోటపాడు మండలం, గవరపాడు గ్రామం మా స్వస్థలం. నేను భీమిలి గాళ్స్ హాస్టల్లో వుండి చదువుకునేటప్పుడు ఒకసారి ఎస్ఎఫ్ఐ విద్యార్థులు వచ్చి సమావేశాలు పెట్టారు. అప్పుడు నేను 7వ తరగతి చదువుతున్నాను. ఆ రోజుల్లో నేను ఎస్ఎఫ్ఐ వైపు చాలా ఆకర్షితురాలినయ్యాను. అయితే ఇంటర్‌కి వచ్చేసరికి 'విద్యార్థి సంఘంలో ఉంటే చదువు సాగదని బలంగా నమ్మడం మొదలుపెట్టాను. అయితే ఇంటర్ పూర్తయిన సంవత్సరం ఎస్ఎఫ్ఐ వాళ్లు సైకిల్ ర్యాలీ పెట్టారు. అనుకోకుండా అందులో పాల్గొనాల్సి వచ్చింది. 15 రోజులపాటు అనేక కార్యక్రమాలు చేశారు. క్రమంగా ఎస్ఎఫ్ఐ మీద అభిమానం ఏర్పడింది. ఆ యాత్ర నుండి వచ్చిన తరువాత 'చదువుతూ పోరాడాల'ని గట్టిగా అనుకున్నాను. డిగ్రీ మొదటి సంవత్సరమే లెక్చరర్లు బెదిరించారు. ఎస్ఎఫ్ఐలో ఉండి నువ్వు ఎలా పాసవుతావో చూస్తామనేవారు. వాటన్నింటికీ నేను భయపడలేదు. డిగ్రీ చివరి సంవత్సరం కృష్ణా కాలేజీ మొత్తానికి నలుగురే పాసయ్యారు. వారిలో నేనొకదాన్ని. అప్పుడు లెక్చరర్లకు ఎస్ఎఫ్ఐ మీద అంతకుముందు ఉన్న దురభిప్రాయం మాయమైంది. ఆ తరువాత పీజీలో కెమిస్ట్రీ తీసుకున్నాను. డిపార్ట్‌మెంట్ ఫస్ట్ వచ్చాను. అప్పుడు నేను ఎస్ఎఫ్ఐలో విశాఖపట్నం జిల్లా సెక్రటరీగా ఉండేదాన్ని. పోరాటాల్లో ముందుంటూనే చదువులో రాణిస్తున్నానని చాలామంది అభిమానించేవాళ్లు. ఎస్ఎఫ్ఐలోకి వచ్చిన తరువాతే నేను మెరిట్ స్టూడెంట్‌ని అయ్యాను. అంతకుముందు సాధారణ విద్యార్థినే. కెమిస్ట్రీలో డిపార్ట్‌మెంట్ ఫస్ట్ రావడం ఆషామాషీ కాదు. చాలా అధ్యయనం చేయాలి. ఆ అధ్యయనం నాకు ఎస్ఎఫ్ఐ నేర్పింది. 2018లో ఆర్గానిక్ కెమిస్ట్రీలో పిహెచ్‌డీ అడ్మిషన్ తీసుకున్నాను. 2022 నాటికి పిహెచ్‌డీ సమర్పించాను. ఈ ఏడాది జులైలో అవార్డు తీసుకున్నాను.

4న 'ఒలే ఒలే పాపాయి' పాట

నితిన్, శ్రీలీల ప్రధాన తారాగణంగా తెరకెక్కుతోన్న 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' చిత్రం నుండి తాజాగా పాట ప్రోమోని విడుదలచేశారు. 'ఒలే ఒలే పాపాయి' అంటూ సాగే ఈ పాటను రామ్ మిర్యాల, ప్రియ ఆలపించగా.. హ్యారిస్ జయరాజ్ సంగీతం అందించారు. జానీ మాస్టర్ డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఈ పాటకు సంబంధించి పూర్తి పాట డిసెంబర్ 4న విడుదల చేయనున్నారు. వక్కంతం వంశీ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. నితిన్ హోం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబరు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది.

'సిల్క్ స్మిత' బయోపిక్

విజయలక్ష్మి వడ్లపాటిగా వెండితెరకు పరిచయం అయిన నటి సిల్క్ స్మిత' వర్ధంతి సందర్భంగా శనివారం ఆమె బయోపిక్‌పై చిత్రబృందం తాజా సమాచారం అందించింది. జయరాం దర్శకత్వంలో ఎస్‌బి విజయ్ నిర్మాణంలో ఈ సినిమా రూపొందుతోంది. టైటిల్ కూడా 'సిల్క్ స్మిత' అని ప్రకటించారు. సిల్క్ స్మిత పాత్రలో చంద్రిక రవి కనిపించనున్నారు. ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ని కూడా ఈ సందర్భంగా విడుదల చేశారు.

విశాల్ 'రత్నం'

విశాల్ కెరీర్‌లో 32వ సినిమాగా 'రత్నం' తెరకెక్కుతోంది. విశాల్‌తో 'మాస్ ఆంటోని' చిత్రాన్ని తెరకెక్కించిన హరి, ఈ సినిమాకి కూడా దర్శకత్వం చేయనున్నారు. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుండి చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ని విడుదల చేసింది. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా 2024 వేసవి కానుకగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్టుగా విశాల్ తెలిపారు.

'పిండం' అలరిస్తుంది

'ఒక జీవి జన్మించాలంటే పిండం నుంచే రావాలి. మరణం తర్వాత పిండమే పెడతారు. జననంలోనూ, మరణంలోనూ ఉంటుంది కాబట్టి పిండం టైటిల్ పెట్టాం. సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులకి కూడా ఈ టైటిల్ ఎందుకు పెట్టామో అర్థమవుతుంది' అని దర్శకుడు సాయికిరణ్ దైదా చెప్పారు. 'కథ ఓకే అనుకున్నాక పనులన్నీ చకచకా జరిగిపోయాయి. సెప్టెంబర్‌కి షూటింగ్ పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుపెట్టాం' అని నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి చెప్పారు. హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమా ఈనెల 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

మణిపాల్ టైగర్స్ విజయం

విశాఖలో సందడిగా ప్రారంభమైన లెజెండ్ టి20 క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి- పిఎం.పాలెం (విశాఖపట్నం)

ఉత్సాహభరితంగా, ఉత్కంఠ భరితంగా సాగిన ఇండియన్ క్యాపిటల్స్ - మణిపాల్ టైగర్స్ టి 20 మ్యాచ్‌లో 4 వికెట్లు మిగిలి ఉండగానే హర్భజన్ సింగ్ సేన మణిపాల్ టెగర్స్ విజయం అందుకుంది. లెజెండ్స్ క్రికెట్ లీగ్ టి-20 తొలి మ్యాచ్ విశాఖలోని పిఎం.పాలెం సమీపంలో ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎసిఎ - విడిసిఎ అంతర్జాతీయ స్టేడియంలో శనివారం జరిగింది. సాయంత్రం ఆరంభమైన ఈ మ్యాచ్‌కు విశాఖ వాసులు తరలివచ్చారు. దీంతో, సందడి వాతావరణం నెలకొంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియన్ క్యాపిటల్స్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. ఓపెనర్‌గా దిగిన కెప్టెన్ గౌతమ్ గంభీర్ ఎనిమిది బంతుల్లో 17 పరుగులు, రికార్డో పావెల్ 11 బంతుల్లో 14 పరుగులు చేసి అవుటయ్యారు. మూడో స్థానంలో దిగిన భరత్ చిప్లి 51 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, ఒక సిక్స్‌తో 65 పరుగులు చేసి రాణించాడు. మిడిల్ ఆర్డర్‌లో దిగిన బెన్‌డంక్ 33 పరుగులు, ఆష్లేయ్ నర్సే 26 పరుగులు చేశారు. మణిపాల్ టైగర్స్‌లో పంకజ్ సింగ్ రెండు, ప్రవీణ్ గుప్తా రెండు, హర్భజన్ సింగ్ ఒకటి, ఇమ్రాన్ ఖాన్ రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మణిపాల్ టైగర్స్ జట్టులోని గ్రాండ్ హోమి 35 బంతుల్లో మూడు ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 58 పరుగులు చేసి రాణించాడు. అమిత్ 32 బంతుల్లో మూడు సిక్స్‌లు, మూడు ఫోర్లతో 48 పరుగులు చేశాడు. వీరిద్దరూ రాణించడంతో ఆ జట్టు విజయం సాధించింది.

విజేతగా నిలిచిన హర్భజన్ సింగ్ సారథ్యంలోని మణిపాల్ టైగర్స్ జట్టు

గెలుపుతో ముగించాలి

- నేడు ఆస్ట్రేలియాతో ఐదో, చివరి టి20
- రాత్రి 7.00గం॥లకు

బెంగళూరు: ఆస్ట్రేలియాతో జరిగిన నాల్గో టి20లో నెగ్గిన టీమిండియా.. ఓ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. శుక్రవారం ఆసీస్‌పై 4వ టి20లో నెగ్గి ఈ ఫార్మాట్‌లో 136వ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ క్రమంలో టి20 ఫార్మాట్‌లో అత్యధిక విజయాలు సాధించిన పాకిస్తాన్(135)ను అధిగమించింది. ఇక నాల్గో టి20లో 20 పరుగుల తేడాతో నెగ్గిన భారత్ 3-1తో సిరీస్‌ను ఇప్పటికే కైవసం చేసుకోగా.. ఐదో, చివరి టి20కి బెంగళూరులోని చిదంబరం స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. నాల్గో టి20లో ఆసీస్‌పై రింకూ సింగ్(46) బ్యాట్ ఝుళిపించగా.. స్పిన్నర్లు అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్ టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించారు.

వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ స్థానంలో జితేశ్ శర్మ చోటు దక్కించుకొని సత్తా చాటాడు. దీంతో అతనికి ఐదో టి20లోనూ చోటు దక్కడం ఖాయం. మరోవైపు పేసర్లు అర్షదీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ స్థానాల్లో చోటు దక్కించుకొన్న ముఖేష్ కుమార్, దీపక్ చాహర్ రాణించారు. దీంతో ఐదో టి20లో భారత్ పెద్దగా మార్పుల్లేకుండా బరిలోకి దిగవచ్చు. ఇక ఆస్ట్రేలియా జట్టులో సీనియర్ల కొరత వేధిస్తోంది. మూడో టి20 ముగిసాక స్మిత్, స్టొయినీస్, జంపా, మ్యాక్స్‌వెల్ తిరుగు పయనం కావడంతో ఆ జట్టు మరి కోలుకోలేకపోయింది.

టి20ల్లో వివిధ జట్ల గెలుపు వివరాలు..

1.	ఇండియా	:136(213 ఇన్నింగ్స్)
2.	పాకిస్తాన్	: 135(226)
3.	న్యూజిలాండ్	: 102(200)
4.	ఆస్ట్రేలియా	: 95(181)
5.	దక్షిణాఫ్రికా	: 95(171)
6.	ఇంగ్లండ్	: 92(177)
7.	శ్రీలంక	: 79(180)
8.	వెస్టిండీస్	: 76(184)
9.	ఆఫ్ఘనిస్తాన్	: 74(118)
10.	ఐర్లాండ్	: 64(154)

జట్లు(అంచనా)..

భారత్ : జైస్వాల్, సూర్యకుమార్(కెప్టెన్), గైక్వాడ్, శ్రేయస్, జితేశ్ శర్మ(వికెట్ కీపర్), రింకు సింగ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, దీపక్ చాహర్, ఆవేశ్ ఖాన్, ముఖేష్ కుమార్.

ఆస్ట్రేలియా: మాథ్యూ వేడ్(కెప్టెన్, వికెట్ కీపర్), ఫిలిప్, హెడ్, మెక్ డెర్మాట్, హార్డి, టిమ్ డేవిడ్, మాథ్యూ షార్ట్, డ్వార్షస్, రిచర్డుసన్, ఎల్లిస్, బెహ్రెన్‌డార్ఫ్, సాంఘా.

ఉత్కంఠ పోరులో టైటాన్స్ ఓటమి

ప్రొ కబడ్డీ సీజన్-10

అహ్మదాబాద్: ప్రొ కబడ్డీ సీజన్-10 తొలి లీగ్ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్‌కు నిరాశ తప్పలేదు. శనివారం నుంచి ప్రారంభమైన ప్రొ కబడ్డీలో ఉత్కంఠ పోరులో తెలుగు టైటాన్స్ 32-38పాయింట్ల తేడాతో గుజరాత్ వారియర్స్ చేతిలో ఓడింది. తొలి అర్ధభాగంలో టైటాన్స్ ఆధిక్యత సంపాదించినా.. రెండో అర్ధభాగంలో గుజరాత్ పకడ్బందీగా ఆడి గెలిచింది. ఓ దశలో 28-30పాయింట్లతో టైటాన్స్ జట్టు గుజరాత్‌కు చేరువైనా.. చివర్లో గుజరాత్ జట్టు తెలుగు టైటాన్స్‌ను ఆలౌట్ చేయడంతో ఓడింది. టైటాన్స్ కెప్టెన్ పవన్ షెహ్రావత్ 11 రైడ్ పాయింట్లు సాధించగా.. మిగతా రైడర్లు నిరాశపరిచారు. ఇక ట్యాకిల్స్‌లో రజ్నీస్ 5పాయింట్లు సాధించగా.. ఇక గుజరాత్ కెప్టెన్ ఫజల్ అత్రఛలి 3ట్యాకిల్ పాయింట్లు, సోను రైడ్ 11 పాయింట్లు సాధించాడు.

యు ముంబ బోణీ

మరో మ్యాచ్‌లో యు ముంబ జట్టు యుపి యోధాపై విజయం సాధించింది. రెండు అర్ధభాగాల సమయం ముగిసేసరికి యు ముంబ 34-31పాయింట్ల తేడాతో పర్వీన్ నర్వాల్ సారథ్యంలోని యుపి యోధాపై నెగ్గింది.

స్లాట్‌లు 30.. రేసులో 165మంది

9న డబ్ల్యుపిఎల్ వేలం

ముంబయి: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) రెండో సీజన్ వేలం బరిలో 165మంది ఆటగాళ్లు నిలిచారు. ఈ మేరకు బిసిసిఐ శనివారం ఓ ప్రకటనలో... 30మంది ఆటగాళ్లకోసం 165మంది పోటీపడుతున్నట్లు వెల్లడించింది. 165మంది క్రికెటర్లు తమ పేరును నమోదు చేసుకున్నారని, ఇందులో 104మంది భారత క్రికెటర్లు కాగా.. 61మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారని పేర్కొంది. అలాగే మరో 15మంది అసోసియేట్ దేశాల నుంచి కూడా తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని, అందులో 56మంది జాతీయ జట్టు(క్యాప్‌డ్)కు ఆడిన ప్లేయర్లు కాగా.. 109మంది అంతర్జాతీయ క్రికెట్(అన్‌క్యాప్‌డ్) ఆడని ప్లేయర్లు ఉన్నట్లు తెలిపింది. దీంతో 9న ముంబయి వేదికగా జరిగే వేలంలో ఐదు ఫ్రాంచైజీలు 30మంది ఆటగాళ్లను మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. డాటిన్, కిమ్ గార్త్ అత్యధికంగా రూ. 50 లక్షలతో వేలం బరిలో నిలువగా.. మరో నలుగురు ప్లేయర్లు రూ. 40 లక్షలతో వేలం బరిలో నిలిచారు. మిగిలిన వారంతా రూ.10 లక్షల కనీస ధరతో వేలంలో ఉన్నారు.

ఆయా ఫ్రాంచైజీల ఉన్న నగదు, స్లాట్స్ వివరాలు..

1.	ఢిల్లీ క్యాపిటల్స్	: 3స్లాట్ల కోసం రూ.2.25 కోట్లు
2.	గుజరాత్ జెయింట్స్	: 10 స్లాట్ల కోసం రూ. 5.95 కోట్లు
3.	ముంబయి ఇండియన్స్	: 5 స్లాట్ల కోసం రూ. 2.1 కోట్లు
4.	ఆర్‌సిబి	: 7 స్లాట్ల కోసం రూ. 3.35 కోట్లు
5.	యూపి వారియర్స్	: 5 స్లాట్ల కోసం రూ. 4 కోట్లు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68